www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:19, గురువారం, 09.11. 2023

## 'యశస్విని' నామినేషన్‌కు వేలాదిగా తరలి రావాలి



- కాంగ్రెస్ పార్టీ 'పాలకుర్తి' ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీతక్క హాజరవుతారని వెల్లడి

..మిగతా 2 లో






## రైతు బందు దుబారానా?

### 24 గంటల కరెంట్ అవసరమా? అని పీసీసీ చీఫ్ అంటున్నడు

- ఓటుకు ఎంతో విలువుంది
- జనం ఆగమైతే గోసపడ్తరు
- పార్టీని చూసి ఓటేయండి
- ప్రజాశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు విచక్షణతో ఓటు వేయాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ఓటుకు చాలా విలువ ఉంటుందని.. ఆషామాషీగా వేయొద్దని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రావాలని.. సేవ చేసే వ్యక్తులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మంచి చేసే పార్టీ ఏది? ఏ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టింది? అనే అంశాలపై ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. '2004 ఎన్నికలకు ముందు తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికలు అవగానే ఇచ్చిన హామీని ఆ పార్టీ విస్మరించింది. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అన్నట్లు నేను

..మిగతా 2 లో



## మోడీ.. మేడిగడ్డకు ఎందుకు పోలేదు?

- బీఆర్ఎస్ నేతలు పిల్ల రాక్షసులు
- కేసీఆర్ బ్రహ్మ రాక్షసి
- రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- ఇప్పటికే కోట్లు దోచుకున్నారు
- మళ్లీ గెలిపిస్తే ఏమీ మిగల్చరు
- కాంగ్రెస్ విజయభేరి యాత్రలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని టీపీసీసీ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ సీఎం చంద్రశేఖర్ రావు రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. చివరకు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి దేశాన్ని వదిలి పారిపోతారని అన్నారు. వీళ్లను గెలిపిస్తే ఆలి మీద తాళిని కూడా లాక్కుపోతారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'దొరల తెలంగాణ కావాలా.. ప్రజా తెలంగాణ కావాలా?' తేల్చుకోవాలని ఓటర్లను ఉద్దేశించి అన్నారు. దోచుకోమంటూ పిల్ల రాక్షసులను ప్రజల్లోకి వదిలాడని కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. పిల్ల రాక్షసులకు బ్రహ్మ రాక్షసుడు కేసీఆర్ ధ్వజమెత్తారు. జోగు రామన్న ఆదిలాబాద్‌ను దోచుకున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆదిలాబాద్‌లో నిర్వహించిన 'కాంగ్రెస్ విజయభేరి యాత్ర'లో రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**బీజేపీకి ఓటేస్తే.. బీఆర్ఎస్‌కు ఓటేసినట్లే**

బీజేపీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్టేనని రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన సభలో కాళేశ్వరం గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. మేడిగడ్డకు మోదీ ఎందుకు పోలేదని, మేడిగడ్డ గురించి మాట్లాడడు కానీ, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌పై మోదీ మాట్లాడుతారని మండిపడ్డారు. కడెం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్ కాదా? అని అన్నారు. ఇక పార్టీలో ఆశావహులు ఎందరు ఉన్నా ఒక్కరికే టికెట్ ఇవ్వగలమని, టికెట్ రాని వారిని కాంగ్రెస్

..మిగతా 2 లో



## కేసీఆర్ బిడ్డను ఎవరూ కాపాడలేరు

- కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుంది
- ఇవ్వాళో, రేపో శిక్ష పడటం ఖాయం
- బీజేపీ అధికారంలోకి వస్తే ధరణి రద్దు
- భాగ్యనగర్.. ను శరాబ్ నగర్ చేశారు
- కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

సీఎం కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుందని, ఇవ్వాళో, రేపో.. ఆమెకు శిక్ష పడటం ఖాయమని, ఆమె జైలుకు వెళ్లాడాన్ని ఎవరూ ఆపలేరని కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలన కామెంట్స్ చేశారు. సోమాజిగూడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ సర్కార్ లిక్కర్ స్కాం, కరప్షన్ మీద పడిందని, ఆమ్ ఆద్మీ పార్టీతో కలసి లిక్కర్ స్కామ్ చేస్తోందని ఆరోపించారు. కేజ్రీవాల్, కేసీఆర్.. ఇద్దరూ కలిసి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శలు చేశారు. లిక్కర్ స్కామ్ చేసి..దోచుకు తింటున్నారన్నారు. రాష్ట్రాన్ని నరకంగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో చీకటి రోజులు పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. గోవా ఎన్నికల్లో కేజ్రీవాల్ రూ.100 కోట్ల అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంలో కూడా కమీషన్లు తీసుకుందన్నారు. 24 గంటలు నీళ్లు వస్తాయని చెప్పారని, కనీసం 4 గంటలు కూడా రావడం లేదని అశ్విని కుమార్ చౌబే ఆగ్రహం వ్యక్తంచేశారు. భాగ్యనగర్..ను శరాబ్ నగర్ ను చేశారని, ప్రజలను

..మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న..

- ఏఐసీసీ మాణిక్‌ఠాక్రే ఆధ్వర్యంలో చేరిక
- పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామని ఆఫర్?
- మల్లన్న చేరికతో 'హస్తం' పార్టీలో పెరుగనున్న జోష్

**విశాల భారతి, హైదరాబాద్:**

కేసీఆర్ ప్రభుత్వంపై నిత్యం నిప్పులు చెరిగే చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్‌ఆయనకు 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతకొంతకాలంగా మల్లన్న కాంగ్రెస్ పార్టీలో చేరుతారంటూ వార్తలు రాగా వాటిని నిజం చేస్తూ ఆ ప్రచారానికి తెరదించారు మల్లన్న. గతంలో

..మిగతా 2 లో



## ఈ రెండు టర్మ్‌లు చూసింది ట్రైలరే..



- వచ్చే ఐదేండ్లలో 24 గంటలు తాగునీరు
- రైతు బంధు కటాఫ్‌విషయంలో ఆలోచిస్తాం
- బీఆర్ఎస్‌వర్కింగ్‌ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో చూసింది ట్రైలర్ మాత్రమేనని.. మళ్లీ తమ పార్టీ అధికారంలోకి వస్తే ఐదేండ్లలో 24 గంటలు తాగునీరు సదుపాయం కల్పిస్తామని బీఆర్ఎస్‌వర్కింగ్‌ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మల్లాపూర్, గాంధీనగర్, జీడిమెట్ల, నాచారం, చర్లపల్లి ప్రాంతాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పుడు ఎన్నో

..మిగతా 2 లో



## ఎల్లుండి హైదరాబాద్‌కు మోడీ రాక

- ఖరారైన ప్రధాని షెడ్యూల్
- మాదిగ, ఉపకులాల విశ్వరూప సభకు హాజరు
- ఎస్సీ వర్గీకరణపై కీలక ప్రకటన చేసే చాన్స్?

..మిగతా 2 లో



## బీసీలు ఏకమైతే వార్ వన్ సైడే..

- కేసీఆర్ అంటే నమ్మకం కాదు అమ్మకం
- కల్వకుంట్ల ఫ్యామిలీ కోట్లకు పడగలెత్తారు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కళ్లున్న కబోది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ వి దగాకోరు పాలిటిక్స్
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

..మిగతా 2 లో

# మోడీ.. మేడిగడ్డకు ఎందుకు పోలేదు?



**మొదటిపేజీ తరువాయి**

కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధిహామీ కూలీలకు రూ.12 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం**

రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ ప్రజా విజయభేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, తాగుడులో తెలంగాణను నంబర్ వన్ చేశారని రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందరికి ఇచ్చారని, కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# రైతు బంధు దుబారానా?

**మొదటిపేజీ తరువాయి**

పోరాడాను. భారాస పోరాటానికి భయపడి కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత భూముల ధరలు పెరిగాయి. రాష్ట్రంలో తండాలకు సైతం శుద్ధమైన నీరు వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్నాం. రాష్ట్రంలో ఒక్కో విద్యార్థి పై రూ.1.25లక్షలు ఖర్చు పెడుతున్నాం.

రైతులకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో రైతుబంధు ఇస్తున్నాం. పోడుభూముల పట్టాల పంపిణీకి కేంద్రం అడ్డంకిగా మారింది. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వడం వృథా అని రేవంత్‌రెడ్డి అంటున్నారు. భూ వివాదాలు ఉండకూడదనే ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. కాంగ్రెస్ హయాంలో లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్లు జరిగేవి. ప్రస్తుతం ఎలాంటి లంచాలు ఇవ్వకుండానే అర్ధగంటలో అవుతున్నాయి. రైతులకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇస్తున్నాం. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా, ధాన్యం కొనుగోళ్ల డబ్బులు ఎలా వస్తాయి? ధరణి తీసేస్తే రైతులకు భూములపై ఉన్న హక్కులు పోతాయి. మళ్లీ దళారుల వ్యవస్థ వస్తుంది'' అని కేసీఆర్ అన్నారు.

**మొరాయించిన హెలికాప్టర్**

కాగజ్‌నగర్‌లో సీఎం కేసీఆర్ హెలికాప్టర్ మొరాయించింది. కాగజ్‌నగర్ సభ అనంతరం హెలికాప్టర్‌లో సీఎం ఆసిఫాబాద్‌కు వెళ్లాల్సి ఉండగా, టేకాఫ్ కాలేదు. దీంతో రోడ్డు మార్గంలో ఆయన ఆసిఫాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరి వెళ్లారు.

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్‌లో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తెచ్చుకోబట్టే ఆసిఫాబాద్ జిల్లా అయ్యిందన్నారు. ''గతంలో వానాకాలం వచ్చిందంటే మంచం పట్టిన మన్యం అని పత్రికల్లో వచ్చేది. ఇప్పుడు ఆసిఫాబాద్‌లో మెడికల్ కాలేజీ, వంద పడకలతో ఆసుపత్రి వచ్చాయి. జల్, జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన కుమురం భీం పేరు జిల్లాకు పెట్టుకున్నాం. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. గిరిజనేతరులకూ త్వరలో పట్టాలు ఇస్తాం'' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న..

**మొదటిపేజీ తరువాయి**

బీజేపీలో చేరిన మల్లన్న ఆ తరువాత ఆపార్టీకిరాజీనామా చేశారు. అంతకుముందు హుజూర్‌నగర్ ఉపఎన్నికలు, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. ఇక ఈ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని, మంత్రి మల్లారెడ్డిని ఓడిస్తానంటూ శపథం చేశారు మల్లన్న. కానీ ఇప్పుడు సడన్ గా ఆయన కాంగ్రెస్ లో చేరారు. అటు కాంగ్రెస్ కూడా మేడ్చల్ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ ను కేటాయించింది. ఈ క్రమంలో మల్లన్నకు అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామని కాంగ్రెస్ ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. తీన్మార్ మల్లన్న చేరికతో కాంగ్రెస్ లో మరింత జోష్ పెరుగుతుందని చెప్పడంలో నో డౌట్. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ బోసురాజు, సీడబ్ల్యూసీ మెంబర్ గురుదీప్ సిప్పల్, ఏఐసీసీ సెక్రటరీలు పీసీ విష్ణునాథ్, రోహిత్ చౌదరి , మన్సూర్ అలీ ఖాన్ తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ బిడ్డను ఎవరూ కాపాడలేరు

**మొదటిపేజీ తరువాయి**

తాగుబోతులుగా మార్చారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు లాక్కుంటున్నారని, ధరణి దోచుకునే పోర్టల్ గా ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని, సర్వే చేసి అనంతరం డిజిటలైజేషన్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విశ్వంలోనే అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్ అని ఆయన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ.. అమర్, అక్బర్, అంథోనిలా మారతారని, అవసరానికి తగినట్లుగా రూపం మార్చుకుంటారన్నారు. ఆయనది అసలు ఏ జాతో చెప్పాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. అవినీతిపరులు, కమీషన్లు తీసుకునేవారిని, దేశాన్ని దోచుకునే వారిని కాపాడుతున్నారని కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్కార్ వెనుకున్నది కాంగ్రెస్ కాదా? అని ఫైరయ్యారు. బీఆర్ఎస్ కు సీ టీం కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. అవినీతిపరులతో ఇండియా కూటమి ఏర్పాటు చేశారని, కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రంగ, బిల్లాలాగా మారాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ కు అవార్డులు ఇవ్వలేదని, వారికి జైళ్ళు ఇస్తామని కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే వ్యాఖ్యానించారు.

# ఈ రెండు టర్మ్‌లు చూసింది ట్రైలరే..

**మొదటిపేజీ తరువాయి**

అనుమానాలు ఉండేవి. వీరికి పరిపాలన సాధ్యమవుతుందా? అనుకున్నారు. పదేళ్ల కిందట 10 రోజులు కరెంటు లేకపోయినా అడిగేవారు లేరు. ఇప్పుడేమో 10 నిమిషాలు కరెంటు పోతే ఇదేనా బంగారు తెలంగాణ అంటున్నారు. కర్ణాటక నుంచి నుంచి వచ్చిన ఒకాయనకు సరిగ్గా స్క్రిప్ట్ ఇవ్వకపోవడంతో.. మా రాష్ట్రంలో 5గంటల కరెంటు ఇస్తున్నాం అని చెబుతున్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే తెలంగాణకు వచ్చి 5 గంటల కరెంటు ఇస్తున్నాం అంటున్నారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే'' అని మంత్రి కేటీఆర్ వివరించారు. రైతుబంధు పథకంపై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు ఇచ్చే రైతుబంధు కటాఫ్ విషయంలో పరిశీలన చేస్తామని అన్నారు. రాష్ట్రంలో రైతులకు తక్కువ భూమి ఉన్న వారికి తక్కువ.. ఎక్కువ భూమి ఉన్న వారికి ఎక్కువ డబ్బులు వస్తున్నాయన్నారు. దీనివల్ల కొంత మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గమనించామని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతుబంధుపై పరిశీలన చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా ఆదాయాన్ని తీసుకువస్తున్నామని, అప్పు తీసుకొచ్చి ఇరిగేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, హెల్త్, పవర్, ఎడ్యుకేషన్ లాంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ఉత్పాదక రంగం పైనే దృష్టి సారించినట్లు వెల్లడించారు. 112 లక్షల కోట్ల అప్పును మోడీ చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ను తిడితే నాలుగైదు ఓట్లు వస్తాయనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తో, 2009 ఎన్నికల్లో టీడీపీతో, 2014,2018 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేశామని, పార్టీ స్థాపించిన నాటి నుంచి ఏ ఎన్నికల్లోనూ, కనీసం స్థానిక సంస్థల్లో కూడా బీజేపీతో కలిసి పనిచేయలేదన్నారు. అలాంటప్పుడు బీజేపీకి బీం ఎలా అవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు కూడా బీ టీం కాదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేయడం లేదని, బీజేపీకి సపోర్టు వల్ల నేనని ఆరోపణలు చేయడంపై మండిపడ్డారు. ఈడీ విచారణను సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్నారని వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని వారు బీజేపీ కి వత్తాసు పలుకుతున్నారా అని ప్రశ్నించారు. దిక్కుమాలిన సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఏది నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ మూడోసారి గెలిస్తే మహారాష్ట్రకు పోయి ఎంపీ స్థానాలను గెలుచుకొని బలపడితే నష్టమని కాంగ్రెస్, బీజేపీ భయపడుతున్నాయన్నారు.

**పాత కంపెనీలకు రాయితీలు ఇవ్వాలి**

కొత్త పరిశ్రమలకు ఇచ్చినట్టే పాత కంపెనీలకు కూడా రాయితీలు ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను పలువురు పారిశ్రామిక వేత్తలు కోరారు. ''మళ్లీ బీఆర్ఎస్‌రావాలి.. తరువాత మన డిమాండ్స్ నెరవేర్చుకోవాలి. గతంలో ఇండస్ట్రీ నడపాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది. కానీ, ప్రత్యేక రాష్ట్రం తరువాత పరిస్థితులు మారాయి. మళ్లీ బీఆర్ ఎస్ ప్రభుత్వం రావడం కోసం అందరూ కష్టపడాలి. బీఆర్ఎస్ వచ్చిన తరువాత పారిశ్రామిక రంగం చాలా అభివృద్ధి చెందింది. అభివృద్ధి కావాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాలి. విద్యుత్ తగినంత ఉండటం వల్లే పారిశ్రామిక వృద్ధి సాధ్యమైంది'' అని పలువురు పారిశ్రామిక వేత్తలు అభిప్రాయపడ్డారు.





# పాలకుర్తిలో కారు పార్టీ ఖాళీ..

- 'హస్తం' గూటికి క్యూ కట్టిన బీఆర్ఎస్ క్యాడర్
- ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు
- దయాకర్‌రెడ్డి ఓడించి తీరుతామని శపథం



**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దెబ్బకు పాలకుర్తి కారు పార్టీ ఖాళీ అవుతోంది. నియోజకవర్గంలోని పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి, దేవరుప్పల, పెద్దవంగర, కొడకండ్ల మండలం నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,లీడర్లు, క్యాడర్‌అంతా బీఆర్ఎస్ కు గుడ్‌బై చెప్తున్నారు. గురువారం సుమారు 1500 మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఝాన్సీరెడ్డి వారికి 'హస్తం' కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రోజు రోజుకీ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూస్తే ఎంతో ధైర్యంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో దయాకర్ రావు ఓటమి ఖాయమని, దయాకర్ రావుని ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఝాన్సీరెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేయడంతో పాటు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బూత్ లెవల్‌నుంచి ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.



# రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు..

**హెచ్చరికలు జారీచేసిన వాతావరణ కేంద్రం**

**విశాల భారతి, హైదరాబాద్:**

రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షదీప్ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మధ్య అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని, దీని ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్నాటక, అండమాన్ నికోబార్ దీవుల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

పైగా ఈశాన్య రుతుపవనాల కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేగాక ఉరుములు మెరుపులతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని హెచ్చరించింది.మంగళవారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో మూడు గంటలపాటు వర్షం దంచికొట్టింది. కొన్ని చోట్ల తేలికపాటిగా, అక్కడక్కడ భారీ వర్షం పడింది. అత్యధికంగా భద్రాద్రికొత్తగూడెంలోని మద్దుకూరులో 10 సెంటీమీటర్లు, యాదాద్రి భువనగిరిలోని నారాయణపూర్‌లో 7.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. శేరిలింగంపల్లి, లింగంపల్లిలో 4 సెంటీమీటర్ల వర్షం పడింది. వచ్చే మూడు రోజులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్లగొండ, సూర్యాపేట, నారాయణపేట, రంగారెడ్డి జిల్లాలతోపాటు మేడ్చల్‌మల్కాజిగిరి, వరంగల్, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# 'యశస్విని' నామినేషన్‌కు వేలాదిగా తరలి రావాలి

**పాలకుర్తి , విశాల భారతి:**



కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మామిండ్ల యశస్విని రెడ్డి గురువారం నామినేషన్ వేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తీసే ర్యాలీ విజయోత్సవ ర్యాలీనీ తలపించి 'హస్తం' సత్తా చాటుదామన్నారు. నామినేషన్ కార్యక్రమానికి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సీతక్క హాజరవుతున్నారని ఝాన్సీరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణులు వారికి ఘన స్వాగతం పలకాలన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రాష్ట్రమంతా కాంగ్రెస్ వేవ్ నడుస్తోందన్నారు. పాలకుర్తిలో యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతుందని ఝాన్సీరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి పాలకుర్తి ప్రజల హక్కు .. అని, కాంగ్రెస్‌ప్రభుత్వంలో అది చేసి చూపిస్తామని ఝాన్సీరెడ్డి నినదించారు.

# ఎల్లుండి హైదరాబాద్‌కు మోడీ రాక

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రధాని మోడీ ఈనెల 11వ తేదీన హైదరాబాద్ కు రానున్నారు. మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా ఆయన రానున్నారు. కాగా ప్రధాని మోడీ షెడ్యూల్ సైతం ఖరారైంది. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని కీలక ప్రకటన చేసే అవకాశమున్నట్లు చర్చ జరుగుతోంది. మూడ్రోజుల గ్యాప్ లో ప్రధానిది రెండో పర్యటన కావడం గమనార్హం. కాగా ఈ సభ పరేడ్ గ్రౌండ్ లో జరగనుంది. ప్రధాని మోడీ ఈనెల 11వ తేదీన సాయంత్రం 4.45 బేగం పేట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా పరేడ్ గ్రౌండ్ కు వెళ్తారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.45 వరకు పరేడ్ గ్రౌండ్ లో మాదిగ, ఉపకులాల విశ్వరూప సభలో ప్రధాని పాల్గొంటారు. సభ అనంతరం సాయంత్రం 6 గంటలకు తిరిగి ఢిల్లీ వెళ్లనున్నారు.

# బీసీలు ఏకమైతే వార్ వన్ సైడే..

- కేసీఆర్ అంటే నమ్మకం కాదు అమ్మకం
- కల్వకుంట్ల ఫ్యామిలీ కోట్లకు పడగలెత్తారు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కళ్లున్న కబోది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ వి దగాకోరు పాలిటిక్స్
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** విద్యార్థుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణాలో ప్రజలు ,యువత నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కేసీఆర్ అంటే నమ్మకం కాదు.. అమ్మకం అని రాజ్యసభ సభ సభ్యుడు లక్ష్మణ్ అభివర్ణించారు . .బుధవారం అయన సోమాజిగూడలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ..రాజకీయ ముసుగులో కల్వకుంట్ల కుటుంబం కోట్ల సంపదకు పడగలెత్తారని ఆరోపించారు . నిరుద్యోగుల పాపం ఊరికే పోదని .. తప్పకుండా ఈ ఎన్నికల్లో కెసిఆర్ గుణపాఠం చెప్తారని అన్నారు . రాష్ట్ర ఖజానాను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని ధ్వజమెత్తారు . . సీఎం కేసీఆర్ ఈ రాష్టంలోని భూములన్నీ అమ్ముకుంటూ మోసం చేస్తున్నారని విమర్శించారు . రాష్టంలో బీసీలు అంత ఏకమయ్యారని ఇక వార్ వన్ సైడ్ అవుతుందని తద్వారా బీజేపీ బీసీ సీఎం అవుతారని పేర్కొన్నారు . దగాకోరు రాజకీయాలు చేయడంలో కాంగ్రెస్, బీఅర్ఎస్ లు దిట్టఅని అయన విమర్శించారు . రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన కాంగ్రెస్ కు బుద్ధి రావడం లేదన్నారు . బీసీ సమాజాన్ని కాంగ్రెస్ నేతలు అవహేళన చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు . రేవంత్ రెడ్డి కల్లున్న కబోధని విమర్శించారు . నిజామాబాద్ లో 11 అసెంబ్లీ స్థానాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీకు టికెట్ ఇవ్వలేదు, రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలని ప్రశ్నించారు . కెసిఆర్ గడీల రాజ్యం బద్దలు కొట్టడానికి బీసీ సమాజం ఏకం అవుతోందన్నారు . అన్ని సామాజిక వర్గాలను మోసం చేసిన ఘనత కెసిఆర్ దని అన్నారు . బీసీ సమాజమంతా ఆలోచన చేయాల్సిన సందర్భం ఇది. కాంగ్రెస్, బీఅరేఎస్ లకు ఓటేస్తే పెంక మీద నుంచి పొయ్యిలో పడ్డట్లేనని చెప్పారు . బీజేపీకి ఒక్క సారి తెలంగాణ ప్రజలు అవకాశం ఇవ్వాలని ..కాంగ్రెస్, బీఅర్ఎస్ లకు దమ్ముంటే బీసీ, ఎస్సీ వర్గాలను ముఖ్యమంత్రి లుగా ప్రకటించాలని లక్ష్మణ్ సవాలు విసిరారు .

# ఎక్కడ పోయినా కాంగ్రెస్..

- ప్రజలు డిసైడ్ అయ్యారు
- – కాంగ్రెస్ ప్రభంజనం మొదలైంది
- సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ఎక్కడ పోయినా కాంగ్రెస్ అంటున్నారని, కాంగ్రెస్ ప్రభంజనం మొదలైందని ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలు డిసైడ్ అయ్యారని.. అందరూ డిసెంబర్ 3 కోసం వెయిటింగ్ అంటూ పేర్కొన్నారు. ఎవరు ఏం ఇచ్చినా.. కాంగ్రెస్‌కి ఓటేస్తారని ఆయన అన్నారు. రేవంత్ నాయకత్వంలో, సోనియాగాంధీ ఆశీస్సులతో కాంగ్రెస్ దూసుకుపోతుందన్నారు. బుల్లెట్‌లా రేవంత్ దూసుకుపోతున్నారని బండ్ల గణేశ్ పేర్కొన్నారు. దేశం కోసం రాజీవ్ గాంధీ బాడీ ముక్కలైందని.. రాజీవ్ బాడీ ముక్కలు ఏరుకుని.. స్మశానానికి రాహుల్ వెళ్లారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కల కోసం కాంగ్రెస్‌ని గెలిపించాలని ప్రజలకు సూచించారు. రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాహుల్ ఎప్పుడూ హద్దు దాటలేదన్నారు. ఎప్పుడైనా ఏకవచనంతో మాట్లాడారా? అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎవడు అని అడుగుతున్నారని.. అహంకారంతో మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నా శ్వాస కాంగ్రెస్.. నా మాట కాంగ్రెస్ అంటూ బండ్ల గణేశ్ అన్నారు. అయ్యప్ప మాలతో చెప్తున్నా.. కాంగ్రెస్ తెలంగాణను ఏలాలన్నారు. తాను కాంగ్రెస్ వ్యక్తిగా గర్వపడుతానని బండ్ల గణేశ్ స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ లో, నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ సభలో, బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే, కొలను హనుమంత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు, ఎం శ్రీనివాస్, జె. ప్రవీణ్,సందీప్,దినకర్, జ్ఞానేశ్వర్, హేమలత, తదితరులు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ది ఆత్మీయత .కాంగ్రెస్ ది అహంకారం

- అహంకారానికి ఆత్మీయతకు మధ్య జరుగుతున్న ఎన్నిక
- గౌడ కులస్తులకు సీఎం కేసీఆర్ పాలనలో మంచి రోజులు
- గౌడల సంక్షేమానికి ఎనలేని కృషి
- కల్లు దుకాణాలను పునరుద్ధరణ
- బోధన్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**బోధన్,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ అంటే ఆత్మీయతని, కాంగ్రెస్ పార్టీ అంటే అహంకారమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అహంకారానికి ఆత్మీయతకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవని అన్నారు. ఎవరు కావాలన్నది ఆలోచన చేసి ప్రజలు నిర్ణయించాలని కోరారు. చెప్పులు విడిచి ఇంట్లోకి రండి అనే వ్యక్తులు కాంగ్రెస్ నాయకులని ధ్వజమెత్తారు. రైతులకు రైతు బంధు ఇస్తుంటే రైతులకు బిచ్చం వేస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్తు ఎందుకని... 3 గంటల విద్యుత్తు చాలదా అని కూడా రేవంత్ రెడ్డి అహంకారంతో అన్నారని ఎండగట్టారు. విద్యార్థి నాయకులను అడ్డమీది కూలీలని రేవంత్ రెడ్డి దూషించారని, ఎంత అహంకారం ఉంటే ఇన్ని మాటలు అంటారని ప్రశ్నించారు. బోధన్ నియోజకవర్గం గౌడ ఆత్మీయ సమ్మేళన సభలో కవిత గారు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ ను భారీ మెజారిటీతో మరోసారి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో గౌడ కులస్తులను విస్మరించారని, నిర్లక్ష్యం చేశారని అన్నారు. కలులు అంటేనే అప్పుడు ఆంధ్రా పాలకులు అవహేళన చేశారని, హైదరాబాద్ లో కల్లు దుకాణాలను మూసివేయించారని గుర్తు చేశారు. ఆంధ్రా పాలకులు అహంకారంతో ఇలా చేశారని, అప్పుడు మంత్రిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కూడా వత్తాసు పలికారని విమర్శించారు. దాంతో అనేక ఇబ్బందులు పడుతున్న గౌడలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో కల్లు దుకాణాలను పునరుద్ధరిస్తామని ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు దుకాణాలను పునరుద్ధరించిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. రేణుకా ఎల్లమ్మ దేవాలయానికి, ముదిరాజుల పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఒక్క రూపాయి అయినా కాంగ్రెస్ పాలనలో ఇచ్చారా చెప్పాలని కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామదేవతల ఆలయాలకు రూ. 10 లక్షలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. ప్రతీ కులవృత్తిని గౌరవించుకుంటేనే సమాజం బాగుటుందన్నది సీఎం కేసీఆర్ విశ్వసిస్తారని స్పష్టం చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా తాటి, ఈత చెట్లు నాటించారని తెలిపారు. జిల్లాకు 5 ఎకరాలను కేటాయిస్తూ జీవో జారీ చేసినా ఏకైక ప్రభుత్వం మనదేనని తేల్చిచెప్పారు. చెట్లపై పన్నును ప్రభుత్వం రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నోటి మాటకు హామీలు ఇవ్వడం కాదని, ఇచ్చిన హామీలను అమలు చేసి సీఎం కేసీఆర్ చూపించారన్నారు. కల్లు దుకాణాలను పునరుద్ధరించడం వల్ల నేరుగా 70 వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తోందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ గౌడ కులస్తులకు ఆత్మగౌరవాన్ని కల్పించారని వివరించారు. మీది మీది మాటలు మస్తు మంది చెబుతారని, కానీ ఆర్థికంగా నిలబెట్టిన వాళ్లే మనవాళ్లవుతారని, అటువంటి వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలియజేశారు. సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలన్నది సీఎం కేసీఆర్ ఆలోచన అని స్పష్టం చేశారు. బోధన్ ప్రాంతంలో అదనంగా తాటి, ఈత చెట్ల పెంపకానికి కూడా సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి బోధన్ కు వచ్చి పోతారని, షకీల్ మాత్రం స్థానికంగానే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు. షకీల్ ముస్లీం వర్గానికి చెందినా కూడా దసరా వస్తే ఎంతో మంది హిందూ మహిళలకు చీరలను పంపిణీ చేస్తుంటారని, దీపావళి వస్తే ప్రతీ కుటుంబానికి పలకరిస్తారని, రంజాన్, క్రిస్మస్ పండగలనూ అంతే ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు. గంగా జమునా తెహజీబ్ ఇదేనని అన్నారు.ప్రశాంతగా ఉంటే



సమాజం బాగుటుందని, తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్క మతకల్లోలం జరగలేదని స్పష్టం చేశారు. ఒక్క గొడవ కూడా కాలేదు కాబట్టే అనేక అంతర్జాతీయ స్థాయి కంపెనీలు హైదరాబాద్ కు వచ్చారని, దాదాపు 22 వేల కంపెనీలు హైదరాబాద్ లో స్థాపించాయని, దాదాపు 30 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మొత్తం నిజామాబాద్ జిల్లాలో ఉమ్మడి పాలనలో కేవలం 2 బీసీ హాస్టళ్లు మాత్రమే ఉండేవని, ఇప్పుడు 23క చేరుకున్నాయని, ఎంతో మంది బీసీ బిడ్డలు బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఇవన్నీ చేశారని చెప్పారు.



# లక్ష కోట్లు మింగేశారు

- ఒక్క కుటుంబం కోసమే 'కాళేశ్వరం'
- 10 టీఎంసీల నీళ్లు వృథాగా వదిలేశారు
- కాళేశ్వరం వండర్ కాదు.. బ్లండర్
- బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం చూపిన విదంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వండర్ అని ప్రచారం చేసుకొంటూ మోసం చేస్తుందని ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ వండర్ కాదు పెద్ద బ్లండర్ గా నిలిచిందని బీజేపీ అధికార ప్రతినిధి, మాజీ ఐపీఎస్ కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు . బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ .. 30 కోట్ల ప్రాజెక్ట్ ను లక్ష ముప్పై వేల కోట్లకు తీసుకుపోయారని ఇంత భారం రాష్ట్ర ప్రజల మీద ఎందుకు వేశారని అయన ప్రశ్నించారు . మేడిగడ్డ పిల్లర్లు కుంగడంతో పది టీఎంసీల నీరును రాత్రికి రాత్రే వృథాగా వదిలేశారని ఆరోపించారు . తెలంగాణ రైతులను మోసం చేస్తూ, నీళ్ళు ఇస్తామంటూ లక్ష కోట్ల నిధులు మింగేశారని ధ్వజమెత్తారు . ఒక కుటుంబం కోసం మాత్రమే కాళేశ్వరం నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు . కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ చేసిన ఇంజనీర్ ల పైన ఎందుకు చర్యలు తీసుకోలేక పోయారని ప్రశ్నించారు . 40 డిజైన్లతో చేసిన ప్రాజెక్ట్ కాదు, ఫాల్ట్ ఎస్టిమేట్ తో, ఫాల్ట్ డిజైన్ లతో ఈప్రాజెక్టును రూపొందించారని తెలిపారు . కాళేశ్వరం ద్వారా నలభై లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పది లక్షల ఎకరాలకైనా నీరు అందించలేకపోయారని మండిపడ్డారు . మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలలో నీళ్ళు లేవని ..ఎప్పుడు నీరు నింపుతారు? , ఎప్పుడు రిపేర్ చేస్తారు ? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని అన్నారు . కాళేశ్వరం నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదని అయన స్పష్టం చేసారు . 12 వందల బలిదానాలతో తెలంగాణ సిద్ధించిందని తెలిపారు . నీళ్ళు, నిధులు, నియామకాలు లక్ష్యంగా రాష్ట్రం ఏర్పడన తెలంగాణ లో ఏ ఒక్క లక్ష్యం నెరవేరలేదని కృష్ణప్రసాద్ విమర్శించారు .



# కేసీఆర్‌కు దీటైన నేత రేవంత్

- మునుగోడు కాంగ్రెస్ నాయకుడు జగన్ యాదవ్
- ఘనంగా నాంపల్లిలో రేవంత్‌రెడ్డి బర్త్‌డే
- కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**మునుగోడు, విశాల భారతి:** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బర్త్‌డే వేడుకలు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు బట్టు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా జగన్‌యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్‌రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ అయిన నాటి నుంచి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేశారన్నారు. సీఎం కేసీఆర్‌కు దీటైన నేత రేవంత్‌రెడ్డి అని జగన్ యాదవ్ అన్నారు. నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకొచ్చే దిశగా అడుగులు వేయిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, పూల వెంకటయ్య , నాంపల్లి సంజీవ, రమేష్ నాయక్, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం, కొండేటి వెంకటయ్య, గడ్డం శీను, గాడిబాక వేలాద్రి, గఫార్ తదితరులు పాల్గొన్నారు.



# జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచార హోరు

- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం
- చిట్యాలలో ఇంటింటి ప్రచారం చేసిన కౌన్సిలర్లు నాయకులు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ 6,9,10 వార్డుల్లో కౌన్సిలర్లు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 8వార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, స్థానిక కౌన్సిలర్ పందిరి గీతా రమేష్, 9 వార్డులో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, 10వ వార్డులో వనమా వెంకటేశ్వర్లు, సిలివేరు శేఖర్ ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి వివరించి మానిఫెస్టో ప్రతులను అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ పథకం అందని గడప నియోజకవర్గంలో లేదన్నారు. చిట్యాల మున్సిపాలిటీ ని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే చిరుమర్తిదేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ, నాయకులు రంగా వెంకన్న, బూరుగు దశరథ, అమరోజు మధు, బెల్లం క్రాంతి కుమార్, ఎస్కే ఇబ్రహీం, ఐలాపురం నరేష్, గంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# మేడ్చల్ నియోజకవర్గంలో సర్వే పేరుతో డబ్బు పంపిణీ

- గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, ఆన్లైన్ పేమెంట్ చేస్తా

హైదరాబాద్, విశాలభారతి: కాలం కలిసి వస్తే నడిచొచ్చే కొడుకుంటాడు మన సామెత అచ్చం నిజం చేస్తున్నారు ఓ మంత్రి. ఎన్నికలవేళ తన కలలు నెరవేర్చుకునేందుకు ఆన్లైన్లో డబ్బులు పంపించేందుకు ప్రయత్నించి, పక్షాలకు, అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.స్థానిక ఓటర్లకు ఆన్లైన్లో మనీ పంపిస్తూ ఓట్లను దండుకునే ప్రయత్నం చేశారు. కష్టపడ్డ, పూలు అమ్మిన, పాలమ్మిన, కాలేజీలు పెట్టిన.ఇవన్నీ చెప్పింది ఎవరో కాదు సాక్షాత్తు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మాటలు. ఇప్పుడు ఎందుకు చెప్పాల్సి వచ్చిందో ఈ కథ వింటే మీకే అర్థమవుతుంది. మంత్రి మల్లారెడ్డి మరొక్కసారి ఎన్నికల బరిలో నిలిచారు. మేడ్చల్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.నామినేషన్ వేసే ముందు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏక పూజలు చేసిన మంత్రి ఆ తర్వాత నామినేషన్ పత్రాలు నేరుగా తీసుకెళ్లి రిటర్నింగ్ ఆఫీసర్ కు అందజేశారు. ఇలా చేయడం రాజకీయ నాయకులకు సర్వసాధనం కానీ ఈయన తీరు వేరు. ఎందుకంటే ఓటర్లను ప్రభావితం చేయడం ఈయనకు కొత్తేమి కాదన్నట్లు తెలుస్తోంది.మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ లో మంత్రికి సంబంధించిన కొందరు వ్యక్తులు స్థానిక ప్రజలు,ఓటర్లకు డబ్బులు పంచేందుకు ప్రయత్నించగా స్థానికులు గమనించి వారి వివరాలు తెలుసుకుని పోలీసులకు అప్పగించారు. కాలనీలో వీరు కొత్తగా కనిపించడంతో స్థానికులు అందరు కూడా వారిని నిలదీస్తారు ఎక్కడ నుండి వచ్చారు, ఇక్కడ ఏం చేస్తున్నారు? ఫోన్ పే లో గూగుల్ పేలు అంటూ ఓటర్లకు ఆన్లైన్ లో డబ్బులు పంచుతున్నారని స్థానికులు నిలదీయడంతో ముఖం చాటేశారు.వారిపై ప్రశ్నల వర్షం కురిపించగా పెద్ద సారు పంపించారు మా హెచ్ఆర్ పంపించారు అని చెప్పేసి సాకులు చెబుతూ తలదించుకున్నారు. ఇలా అడ్డదారులు తొక్కి ఓటర్ల నాడిని పట్టుకొని ఓట్లు సొమ్ము చేసుకునేందుకు ఆ పెద్దమనిషి ప్రయత్నించారని స్థానికులు మీడియాకు పోలీసులకు వివరించారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన అడ్డదారుల్లో డబ్బులు పంచుతూ ఓట్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం ఏ మేరకు సమన్వయసం ఈ విషయమై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఊరు గాని ఊరు పల్లె గాని పల్లె, మన మాట కాదు ఆయనను వారి మేడ్చల్ నియోజకవర్గం లో ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ ఓటర్లతో మమేకమై,డబ్బులను ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తున్నారు. ఇదే విషయం లో నీలాదీగా సర్వే కోసం వచ్చామని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ స్థానిక ప్రజలు తెలివిగలవారై విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుపోవడంతో, రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు పోలీస్ స్టేషన్కు తరలించారు. వారు సేకరించిన పూర్తి వివరాలు మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నారు. మంత్రి మల్లన్న తీరు వేరంటే. .అతిశయోక్తి కాదు. ఈ విషయంపై ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.



# కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం నామినేషన్

- ప్రజలకు సేవ చేయడమే నా సంకల్పం.
- కాంగ్రెస్ పార్టీ గడ్డుకాల పరిస్థితుల్లో బలోపేతనికి ఎనలేని కృషి
- 22 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడ్డ
- నియోజక వర్గంలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రశ్నించే గొంతుక గా ప్రజా ఆదరణ ఉంది.
- పార్టీ శ్రేణుల సూచన మేరకే పోటీ
- కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిసున్నపు వసంతం వెల్లడి

**విశాలభారతి, చేవెళ్ల:** చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నపు వసంతం వెంకటేశ్వర ఆలయం నుండి భారీగా ప్రజలతో పార్టీ కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఇన్నాళ్ళ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు శ్రేయోభిలాషుల కోరిక మేరకు పోటీకి నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. అధిష్టానం తనను ఇంకా గుర్తిస్తుందని ఎదురుచిసినట్లు చెప్పారు. 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పార్టీ గుర్తించలేదని అవేదన వ్యక్తం చేశారు. పార్టీ గడ్డుకాల పరిస్థితులు ఎదుర్కున్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేసిందెవరో అధిష్టానానికి తెలిసినా చివరకు తనకు మాత్రం టికెట్ ఇవ్వకపోవడం పట్ల భాదను వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజలకు అడుగడుగునా వెన్నంటే ఉంటూ ఎప్పటికప్పుడు అధికార పార్టీని ప్రశ్నించిన వ్యక్తిగా ప్రజలు తనను గుర్తించారని అన్నారు. ఈసారి తనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని, అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని ఆశించిన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కరువైందని పేర్కొన్నారు. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకునే చేవెళ్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమైనట్లు ప్రకటించారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. సున్నపు వసంతం అంటే చేవెళ్ల నియోజకవర్గంలో తెలియని వారు లేరని చెప్పారు. ప్రజలు తనను విశ్వసిస్తారనే నమ్మకంతో వారి సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామ గ్రామాన తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నానని మళ్లీ గ్రామాల్లోకి వెళ్లి తనను గెలిపించమని కోరుతానని చెప్పారు. చేవెళ్ల నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.



# ఎల్బీనగర్ కు సామ రంగారెడ్డి విజయం అవసరం

**జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పల నర్సింహ్మారెడ్డి**

**హయత్ నగర్, విశాల భారతి:** 'ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి విజయం అవసరం' అని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రజల పక్షపాత సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మన్సూరాబాద్‌డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం రేషన్ షాపుల వద్ద ఉన్న ప్రజలకు, గడపగడపకు, తిరుగుతూ కమలం పువ్వుకు ఓటు వేసి రంగారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కల్మషం లేకుండా పదవి ఉన్నా.. లేకపోయినా.. ప్రజా సేవకే అంకితమై అనేకమైన సేవలు అందించారన్నారు. ఎల్బీనగర్లో అప్పుడు టీడీపీ, నేడు బీజేపీ నుంచి నుంచి అన్ని డివిజన్లలో కార్పొరేటర్లను గెలిపించుకున్న ఘనత సామ రంగారెడ్డిదే అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతు బీజేపీ ఇవ్వాలని ఒక్కసారి అవకాశం ఇస్తే నిర్దిష్టమైన ప్రణాళికలతో ఎల్బీనగర్ ను కార్పొరేటర్లను కలుపుకొని మరింత వేగంగా అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కోట్ల నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్, జాన్మియా, గంగాధర్, జానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతు నాకే లభిస్తుంది

- బహుజన రాజ్యాధికారం కోసం ప్రజల ఎదురుచూపులు
- నియంతన పాలనకు చెక్ పెట్టాలి
- నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తప్పక గెలుస్తా



**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట నియోజకవర్గ ప్రజల మద్దతు నాకే లభిస్తుంది, రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తానని సూర్యాపేట బివిస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఎస్పి పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గాంధీనగర్ పెద్దమ్మ తల్లి దేవాలయం, జిల్లా కేంద్రం లోని అయ్యప్ప స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో ప్రార్థనలు చేశారు.బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆర్డిఓ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు తన గెలుపును ఆకాంక్షిస్తున్నారని అన్నారు. సూర్యాపేట సంపదను దోచుకుని మంత్రి జగదీష్ రెడ్డి బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మతుల పేరుతో నాలుగున్నర సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకునే వారిని తీవ్ర ఇబ్బందుల గురి చేశారని ఆవేదన వెలిబుచ్చారు. మంత్రి జగదీష్ రెడ్డి పాలనలో ఆర్యవైశ్య వ్యాపారులు పన్నులు కట్టాలని ఇండ్లకు తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. బీఎస్పీ పార్టీ గెలిస్తే వారి ఇబ్బందులు తొలిగిపోతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంట్రాక్టు ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు. 46 జీవో ద్వారా నిరుద్యోగుల పొట్ట కొట్టి ఆంధ్ర వారికి మేలు జరిగే విధంగా జీవోలు జారీ చేశారని అన్నారు. గ్రూప్ పరీక్షలు రద్దు చేయడంతో విద్యార్థులు మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే ప్రేమ పేరుతో ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించడం బాధాకరమని అన్నారు.ప్రేమ పేరుతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఎందుకు ఉద్యోగం ఇచ్చారో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మంత్రి జగదీష్ రెడ్డి పైన ఉందన్నారు. నా వైపు వచ్చిన కొంత మంది ప్రజా ప్రతినిధులు భయభ్రాంతులకు గురిచేసి తన వెంట తిప్పుకుంటున్నారని, అయినా వారి మనసు నా వెంటే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.బహుజనులంతా ఏకమై ఓటు ఆయుధంతో ఈ దొరల పాలనకు సరైన బుద్ధి చెప్పాలని కోరారు. బహుజన పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నామినేషన్ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వట్టే రేణుక యాదవ్, కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ధరావత్ నీలాభాయి లింగ నాయక్, గండూరి రాధిక రమేష్, మాజీ ఎంపీపీ భుక్యా కాంత, సర్పంచులు కేశబోయిన మల్లయ్య, బోడబట్ల కవిత శీను, ఎంపిటిసిలు చెరుకు ఇందిర శ్రీనివాస్, ఉప్పుల మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచులు సోమగాని లింగస్వామి, నాగేశ్వర రావు, మాజీ ఎంపిటిసిలు మట్టపల్లి ఉమా శ్రీనివాస్, సూర పద్మ వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే. చాంద్ పాషా, మీర్ అక్బర్, బి.ఎస్.పి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

**జఫర్ గడ్ విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని తీగారం గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు, మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జఫర్గడ్ మండల ఇన్చార్జి వెంకటేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు నూకల ఐలయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి,కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు జట్టబోయిన గోపాల్,ఉప సర్పంచ్ కలకోట అనీల్ కుమార్,మండల నాయకులు సింగపూరం అశోక్,అనుముల సంపత్, కలకోట స్వామి,కలకోట పరశురాములు,గోరంతల కుమార్ చల్ల మల్లేష్, పెండ్లి శ్రీనివాస్,పెండ్లి మనోహర్, పెండ్లి రాంరెడ్డి,నర్సింగోజు రాఘవులు,వెంకటయ్య, కలకోట వెంకటయ్య,ఈరెల్లి రాజయ్య,కనుకయ్య, గజ్జల్లి ఎల్లయ్య,సముద్రాల శ్రీనివాస్,ప్రవీణ్,పెండ్లి పూర్ణచందర్,పెండ్లి రాకేష్, రాజేశ్వర్,సింగపురం నరేష్, దిలీప్, కలకోట వెంకటేష్, శేఖర్,కుస రాజు కొమురయ్య,యాదయ్య, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సోషల్ మీడియా కట్టడి పకడ్బందీ చర్యలు

- పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్ ఎక్కువగా గుర్తించాలి
- కోడ్ ఉల్లంఘున పై చర్యలు తప్పవు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేటవిశాలభారతి:** జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వచ్చే వార్తలు, ప్రకటనలు ట్రాకింగ్ ద్వారా కట్టడికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎంసిఎంసీ కమిటీ సమావేశంలో అదనపు యస్.పి. నాగేశ్వరరావు తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు దినపత్రికలు, వివిధ చానల్స్ లలో వచ్చే వార్తలు, ఆర్టికల్స్ లను నిరంతరం పరిశీలన చేసి సస్పెక్టెడ్ , పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్ పై ఆయా నియోజక వర్గాల ఆర్.ఓ లకు క్రమ మార్గం ద్వారా తదుపరి చర్యలపై పంపించాలని అలాగే వ్యయ పరిశీలకులకు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు తీసుకోవాలని, సోషల్ మీడియా కట్టడి కి నోడల్ అధికారితో పాటు కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే వార్తలు, ఆర్టికల్స్ పై ట్రాకింగ్ సిస్టం ద్వారా గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి సస్పెక్టెడ్ ఐటమ్స్ పై కమిటీ తో సమీక్షించారు.ఈ సమావేశంలో డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి.ఈ మల్లేషం, కమిటీ సభ్యులు వీరా రెడ్డి, బి. కృష్ణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేట లో అయ్యప్ప స్వామి మాలదరణ చేసిన భక్తులు

**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట పట్టణంలోని శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం లో బుధవారం అయ్యప్ప స్వామి మాలదరణ కోసం భక్తులు అధికసంఖ్యలో వచ్చారు.బుధవారం అయ్యప్పస్వామి వారం కావడం తిధి మంచిగా ఉండటంతో అధిక సంఖ్యలో భక్తులు మాలలు వేసుకున్నారు.ఆలయ పూజారి రెంటాల సతీష్ శర్మ ,కోటి అయ్యగారులు మూల విరాట్ కు తెల్ల వారిజమున పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మాలలు వేశారు.బుధవారం ఒక్క రోజే 250 మంది స్వాములు మాలలు వేసుకోవడం విశేషం.అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యంరాజు ,దీక్షా సమితి రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి తో సహా పలువురు మాల మాలదరణ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గురు స్వాములు , రాచకొండ దేవయ్య ,ఎం దుర్గా ప్రసాద్ ,వంకాయలాపాటి శంకర్ చౌదరి , నారాయణ్ వెంకటరెడ్డి స్వామి శేఖర్ స్వామి , తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అయ్యప్ప స్వామి భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



## కాంగ్రెస్ లో చేరిన నేలపట్ల సర్పంచ్

- 50 సీపీఎం కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి

**పాలేరు విశాల భారతి:** కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామ సీపీఎం సర్పంచ్ రెంటాల ధనమ్మ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఆమెతోపాటు మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యుడు సహా 50కుటుంబాల వారికి బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నేలపట్ల వెళ్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు పర్యాయాల బీ ఆర్ఎస్ పాలన నచ్చక శీనన్న వెంట నిలిచిన మీ అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.ఇంకా కాంగ్రెస్లో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి రెంటాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యుడు వార వీరభద్రం, నీటి సంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకట రెడ్డి, మాజీ ఎంపీపీ జూపల్లి గోపాలరావు, నాయకులు హాఫీరుద్దీన్, జొన్నలగడ్డ రవి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి టీచర్ దుర్మరణం



**తిరుమలయపాలెం విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండా గ్రామం అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న దేవరశెట్టి రమ, భర్త రాంబాబు ఇద్దరు కలిసి ఖమ్మంలో చదువుతున్న తమ పాప రుషితను కలిసి వస్తూ ఖమ్మం నందు పివిఆర్ గార్డెన్ దగ్గర ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది మృతురాలికి కుమారుడు భరత్ 20 సంవత్సరాలు కుమార్తె రుషిత 18 సంవత్సరాలు ఉన్నారు ఈమె అంగన్వాడి టీచరుగా ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో కేశతండ ఆవాసము నందు విధులు నిర్వహిస్తూ ఉంది ఈ దుర్ఘటన తెలిసిన వెంటనే అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి వసపంగు వీరన్న, సారిక, శ్వేత, మంజుల, సుహాసిని, పద్మ, సునీత, ఉపేంద్ర, గాయత్రి, రజిని, పుష్ప, పద్మ, లలితా, దస్మ, మరియు అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



## అమ్మవారి హుండీ లెక్కింపు

**1లక్ష 11వేల హుండీ ఆదాయం**

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా పరిశీలకురాలు వెంకటలక్ష్మి, పర్యవేక్షణలో హుండీ తాళాలు లెక్కించారు. మార్చి 29, 2023 నుండి నవంబర్ 8వ తేదీ వరకు నాలుగు హుండీల ద్వారా రూ. 1,11,695 లు నగదు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావు, సహాయకులు అవిరొండి రమేష్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, జిట్టా శేఖర్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి

**పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్***

తిరుమలయపాలెం విశాల భారతి: యాదవ కురుమల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన గొప్ప వ్యక్తి పొంగులేటి శీనన్న అని, పదవి ఉన్నా లేకున్నా, అధికారం ఉన్నా లేకున్నా, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయంలో నిలిచిపోయిన సేవా తత్పరుడు మంచి వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిపించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు

ఈరోజు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కొరకు పిండిప్రోలు గొర్రెల సంఘం అధ్యక్షులు దొడ్డ గురవయ్య అధ్యక్షతన మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేస్తానని, కురుమ యాదవులను కోటీశ్వరులను చేస్తానని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తానని, ఉపాధి హామీ పథకం ద్వారా గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేస్తానని, ఎన్నో హామీలు ఇచ్చి, గొర్రెల పంపిణీ పథకం కింద డీడీలు తీసిన వారికి గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, దూదిమెట్ల వెంకట్, జాల రావి, గుంటి మల్లయ్య, జాల నాగేశ్వరరావు, పూజల శ్రీను, బసన బోయిన వీరయ్య, జాల వెంకటేశ్వర్లు ,నూకల ఏడుకొండలు , జాల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆదుకున్న ధర్మారం గ్రామ వార్డు మెంబర్**



**విశాల భారతి అడ్డగూడూరు:** ధర్మారం గ్రామంలో నిన్న సాయంత్రం కో ర్ణ పాపమ్మ చనిపోయినందున రెండో వార్డ్ నెంబర్ విషయం తెలుసుకొని వారి యొక్క కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందించిన తూత్ కు శ్రావణి నరసింహారావు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఉద్యోగులు ఆర్థికసాయం



**నడిగూడెం విశాలభారతి:**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నడిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిలుకూరు శ్రీనివాసాచారి కుటుంబ సభ్యులకు బుధవారం నడిగూడెం ఉద్యోగులు 19000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మన్నెం నిరంజన్ రెడ్డి, వి ఎల్ ఎన్ చారి, కనకం అక్షపతి, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ్ల మద్దతు బీఎస్పీ కే

**బీఎస్పీ పార్టీలో చేరిన గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్**

**సూర్యాపేట విశాలభారతి :** శ్రీ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ గౌడ్ బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ , బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండ భీమయ్య గౌడ్ గ సమక్షంలో బీఎస్పీ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధి కోసం పాటు పడుతున్న బీఎస్పీ పార్టీకి గౌడ కులస్తుల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణపల్లి లలిత, ఆవుల అంజయ్య, బానోతు కళ్యాణి తదితరులున్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బీఎస్పీ మండల అధ్యక్షుడు

**నడిగూడెం విశాలభారతి:**బహుజన్ సమాజ్ పార్టీ నడిగూడెం మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని,కొత్తగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిఎస్పీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నవీన్, గోపి, వంశీ, కోటేశ్వరరావు,హరీష్, తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నడిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి, సర్పంచ్ గుజ్జా అనసూర్యమ్మ, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదీర్, నడిగూడెం సర్పంచ్ నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, రత్నవరం సర్పంచ్ పద్మాప్రభాకర్ రెడ్డి,ఈకే పేట ఉపసర్పంచ్ రమేష్ బాబు, శ్రీను, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మహాసభ కరపత్రాలు విడుదల

**దేవరుప్పుల విశాల భారతి:** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద మాదూరు గ్రామంలో హైదరాబాదులో నవంబర్ 11న జరిగే మాదిగ విశ్వరూప మహాసభ గోడ వాల్ పోస్టర్లు ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షులు పడమటిరెడ్డి నరసింహ మాదిగ విడుదల చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో పాల్గొని మన మాదిగ విశ్వరూపం చూపించి విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంగరి రాములు మాదిగ, రాపాక యాదగిరి, మునిగొండ పరశురాములు, జోగు యాదగిరి, సిరుపల్లి ముత్తయ్య, జోగు మహేందర్, పానుగంటి ఎల్లయ్య, గన్నెపాక భాస్కర్, మునికొండ మల్లయ్య, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎన్నారై తిరుపతి రెడ్డి అనుచరులు

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డితో పాటు జనగామ జిల్లా,దేవరుప్పుల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని ఎర్రయ్య,రేవంత్ రెడ్డి అనుచరుడు నీలారపు శ్రీ పాల్ యాదవ్,జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి,గండిపెల్లి యాకయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కేటిఆర్ వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## భువనగిరి గడ్డపై గర్జించిన కాంగ్రెస్

- జనసముద్రంలా మారిన పట్టణదారులు
- జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తిన భువనగిరి ఖిల్లా
- జన నీరాజనాల మధ్య సాగిన కుంభం నామినేషన్ ర్యాలీ
- రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి విశాల భారతి:** పట్టణంలో జరిగిన కుంభం అనిల్ కుమార్ గారి నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు వేల సంఖ్యలో తరలి వచ్చారు. భువనగిరి పాత బస్టాండ్ సాయి బాబా మందిరం నుండి డప్పు చప్పుళ్లతో,కోలాటాలతో,పీర్ల ఊరేగింపుతో మొదలైన ర్యాలీ కనుచూపు మేరంతా మూడు రంగుల కాంగ్రెస్ జెండాలతో నిండిపోయి జన ప్రవాహంలా కదిలింది. దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ జనాలు తమ అభిమానాన్ని చాటగా ప్రజలందరికి అభివాదం చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకోగా అనిల్ కుమార్ గారిని అభిమానులు భారీ గజమాలతోసన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా నడుస్తుందని ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీపై విసుగుచెంది మార్పు కోసం ఎదురు చూస్తున్నారని రాబోయే 20 రోజుల్లో 40 సంవత్సరాల చరిత్రని తిరగరాస్తూ భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ టౌన్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్ని మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు, కుంభం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం.

**భువనగిరి విశాల భారతి:** హనుమాపురం మన్య వారి పంపు మరియు వడపర్తి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఓపెన్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ అమ్మపురం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి మన్యవారి పంపు సర్పంచ్ బోయిని పాండు వడపర్తి ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షులు రాగాల శ్రీనివాస్ పైల దేవేందర్ రెడ్డి వంగేటి కొండల్ రెడ్డి ఆముదాల రమేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంధ కళాకారుడికి ఆర్థిక చేయూత

**దేవరుప్పుల విశాల భారతి:** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ ) దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ రాపోల్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శంకరాచారి అనే పాలకుర్తికి చెందిన అంధకళాకారుని యొక్క క్యాషియో ప్రదర్శన, పాటలు ఫ్లూట్ ద్వారా పాటల ప్రదర్శన ఇచ్చి విద్యార్థులను, ఉపాధ్యాయులను మంత్రముగ్ధున్ని చేసినారు. వారి ప్రదర్శనకు మెచ్చి విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఆర్థిక సహాయము అందజేసినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాకారుని నైపుణ్యాన్ని మెచ్చుకుని అందుడు అయినప్పటికిని గొప్ప కళా నైపుణ్యాన్ని కలిగి ఉన్నాడని కొనియాడినారు.ఈ కార్యక్రమంలో Nss po జి అరుణాకర్ ,లెక్చరర్స్ భాస్కర్ ,రాధిక ,చైతన్య హరితకుమారి, రహీమున్నీసా, శ్రీను, రవీందర్ ,మహేష్ ఉదయకుమార్ ,భవాని, సుమా ,ఆదర్శకుమారి,వాలంటీర్స్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చిన పెద్దమడూర్ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,జిల్లా నాయకుడు రుద్రోజు భాస్కరాచారి,పెద్ద పెద్దమడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం,పెద్దమడూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు భువనగిరి నరసింహ, కోపరేటివ్ డైరెక్టర్ ఆకవరం రవీందర్ రెడ్డి, మదూరి ఉపేందర్ రెడ్డి, సోమిరెడ్డి, పోతుగంటి మురళి, పచ్చిమట్ల సాయిలు, యాదయ్య, గౌరిపెల్లి బుచ్చిరెడ్డి,అక్కల శ్రీనివాస్, మొటికే రాములు,కారిపోతుల రాములు,బొంత అశోక్,చెరుకు యాకయ్య,భువనగిరి సోమల్లయ్య, ఎల్లయ్య, ఐలయ్,సౌడబోయిన యాదగిరి,మేకపోతుల యాకన్న,గణిపాక రామయ్య,సోమయ్య,బుచ్చయ్య,ఇక్కుర్తి ఉప్పలయ్య,ఎల్లయ్య, యాదయ్య,కర్రే చంద్రయ్య,తదితరులు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి,ఎస్సి సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,తదితరులు పాల్గొన్నవారు.



## మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం విస్తృత ప్రచారం

దేవరుప్పుల విశాల భారతి: మండలం,కామారెడ్డి గూడెం గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎళ్ళబోయిన గిరి యాదవ్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామారెడ్డి గూడెం గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో వాడవాడన సిసిరోడ్లు,గ్రామానికి ఇరువైపులా బిటి రోడ్లు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తున్నారని, కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన ఎర్రబెల్లి దయన్నను భారీ మెజారిటీతో కామారెడ్డి గూడెం ప్రజలు గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మ హ్మద్ జాకీర్,ఉప సర్పంచ్ మరాఠీ కృష్ణ,మాజీ సర్పంచ్ చింత సోమయ్య,బిఆర్ఎస్ నాయకులు బిళ్ళ యాదవ రెడ్డి,బిఆర్ఎస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి కోనేటి పద్మ,దుద్దుల సత్తయ్య,మరాఠీ మల్లేశ్,వార్డు సభ్యుడు తాటిపెల్లి యాదగిరి,గ్రామ ప్రదాన కార్యదర్శి తాటిపెల్లి మహేష్, మొలుగూరి శేఖర్, శ్రీను,మహేష్,బిక్షం,చంద్రమ్మ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముస్లింల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లింలు

తొర్రూర్ టౌన్ విశాల భారతి:
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ మరియు మండల కేంద్రం చెందిన సుమారు 60 మంది ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారికి ఝాన్సీ రెడ్డి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించిందని తెలుపుతూ ముస్లిం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యార్థులు చదువులకు కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములకు యువత మరియు వివిధ వర్గాల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్రంలో మరియు పాలకుర్తి నియోజకవర్గంలో జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ గుమ్ షావలీ, మహమ్మద్ రహీం ఖాన్, షేక్ బాబా, సయ్యద్ అంజుమ్, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ గఫార్, మహమ్మద్ అన్వర్,షేక్ బేబాని,మహమ్మద్ యాదుల్, మహమ్మద్ అలీమ్ ఖాన్, మహమ్మద్ కలీమ్ ఖాన్,షేక్ యాకుబ్ పాషా,మహమ్మద్ పాషా, అహ్మద్ ఖాజా, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సైదా మరియు మహ్మద్ యాకుబ్ పాషాతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వాజేడు విశాలభారతి:** వాజేడు మండలం పేరూరు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొడ్డే శరత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి, తెలంగాణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు, గడీల పాలనను ధ్వంసం చేసి ప్రజల పాలనను తీసుకురావాలంటే కాంగ్రెస్ కి ఓటేసి గెలిపించాలని కోరారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమల్లోకి తీసుకొస్తామని, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విక్రాంత్ బాబు బుల్లె జనార్ధన్ పూణెం రాంబాబు గొడ్డే శరత్ రామచంద్ర బాబు దాసరి సత్యం మురారి ఎస్ కే ఖాజావలి దుర్గాప్రసాద్ తిప్పనపల్లి భాను సతీష్ సూరిబాబు నరసయ్య మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని పూజలు

**తొర్రూర్ టౌన్ విశాలభారతి:** త్వరలో తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం,ప్రభుత్వం నియోజకవర్గంలో బిఆర్ ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారంలోకి రావాలని రామ సహాయం కృష్ణకిషోర్ రెడ్డి , ఎంపీపీ అంజయ్య , మాజీ ఎంపిపి కర్నె సోమయ్య జెడ్ పిటిసి మంగళంపెల్లి శ్రీనివాస్ , మున్సిపల్ ఛైర్మెన్ రామచంద్రయ్య ప్రజా ప్రతినిధులు స్థానిక బొడ్రాయి దేవతకు కొబ్బరికాయలు కొట్టిపూజలు నిర్వహించారు. అనంతరం తొర్రూరు పట్టణంలోఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వించి బిఆర్ ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కొత్తగా ప్రకటించిన తెలంగాణ ప్రజలకు ధీమా పేరుతో అర్హులైన మహిళకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద 3000 రూపాయల జీవన భృతి , 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించే విషయంపై , వృద్ధులకు, వితంతువులకు 5116 రూపాయలు, వికలాంగులకు ఆరు వేల నూటపదహార్ల రూపాయల ఆసరా పెన్షన్ అందించే తదితర అంశాలపై తొర్రూర్ పట్టణంలోని వార్డుల లోని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం,నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారంలోకి రావడానికి తమసహకారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్స్ దొంగరి రేవతి శంకర్, బిజ్జాల అనిల్, ఎన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, పంజా కల్పన, మహమ్మద్ జలీల్, రాయిశెట్టి వెంకన్న , పట్టణ వ్యాపార ప్రముఖులు నూనె మోహన్ రావు ,రామ్మూర్తి, గాండ్ల వెంకన్న స్థానిక స్వచ్ఛంద సంఘాల మహిళలు, మైనార్టీ ప్రతినిధులు, పార్టీ అభిమానులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు,




## హనుమంతు గౌడ్ మృతి బాధాకరం

**నడిగూడెం విశాలభారతి:** మండలంలోని బృందావనపురం గ్రామానికిచెందిన పుట్టా హనుమంతు గౌడ్ మృతి బాధాకరమని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బృందావనపురం గ్రామంలో నిర్వహించిన హనుమంతు గౌడ్ దిశదినకర్మ లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చాపల శ్రీహరి, గునుగుంట్ల బాలకృష్ణ, కుంచం ఉపేందర్, షేక్ రఫీ, లంజపల్లి సైదులు, నెమ్మది రమేష్, పులి లక్ష్మణ్, నూకపంగుఈదయ్య నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టులకు గుర్తింపునివ్వకపోవడం సిగ్గుచేటు

- పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో అక్క్రిడేటెడ్ వారికే అవకాశం
- ఆర్ఎన్ఐ గుర్తింపుకు విలువ లేదా
- అక్క్రిడియేషన్ ఉంటేనే జర్నలిస్ట్ అనే పదం ఏ చట్టంలో ఉందా
- ఆర్ఎన్ఐ గుర్తింపు గల పత్రికా జర్నలిస్ట్ లకు అవకాశం కల్పించాలి
- టీఏజెఎఫ్ డిమాండ్

**రామన్నపేట విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న సాధారణ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.. కాగా ఎన్నికల ప్రక్రియలో భాగమైన పోలింగ్ మరియు కౌంటింగ్ మీడియా కవరేజ్ లో ప్రభుత్వం, ఐ అండ్ పీఆర్ కేవలం అక్క్రిడియేషన్ పొందిన జర్నలిస్ట్ లకే అవకాశం ఇవ్వడం సిగ్గు చేటని, ఆర్ఎన్ఐ ద్వారా గుర్తింపు పొందిన అక్క్రిడియేషన్ పొందని పత్రికలు పత్రికలు కావా.. వీటిల్లో పని చేసే జర్నలిస్ట్ లు జర్నలిస్టులు కారా.. ఈ పత్రికలు రాసే వార్తలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవడంలేదా.. అక్క్రిడియేషన్ ఉంటేనే జర్నలిస్ట్ అనే పదం ఏ చట్టంలో ఉందని తెలంగాణ అల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఏజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రధానంగా చిన్న పేపర్లలో పనిచేసే జర్నలిస్ట్ ల సంఖయే ఎక్కువ, మెజారిటీ ఇస్లా అనే పదానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానం ఏంటి.. ఇప్పటి వరకు వారికి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమాలు ఏంటి.. మెజారిటీ గల చిన్న పత్రికలకు జర్నలిస్ట్ లకు కనీసం గుర్తింపు ఇవ్వలేని పరిస్థితి తలెత్తినదని మండిపడ్డారు. అక్క్రిడియేషన్ గుర్తింపు అనేది జర్నలిస్ట్ అనే పదానికి ప్రామాణికం అని కాకుండా ఆర్ఎన్ఐ గుర్తింపును ప్రామాణికంగా తీసుకుంటూ అక్క్రిడియేషన్ లేని మీడియా ప్రతినిధులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో కవరేజ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పత్రికల ఎడిటర్ల సమాచారాన్ని మరియు వివరాలను ప్రామాణికంగా పరిగనించి పాస్ లు అందించాలని, ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలలో మీడియా కవరేజ్ లో అవకాశం కల్పించాలని తెలంగాణ అల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఏజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ డిమాండ్ చేశారు.



## విద్యార్థుల ఉన్నతిలో అధ్యాపకుల పాత్ర కీలకం

**తొర్రూరు టౌన్ విశాల భారతి:** అధ్యాపకుల పాత్ర కీలకమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు తెలిపారు.ఎస్సీ , ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన బరిగెల నారాయణను బుధవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.నూతన పదవికి న్యాయం చేయాలని, అధ్యాపకుల అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని సహచర అధ్యాపకులు కోరారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూఅధ్యాపకులు సమాజ నిర్దేశకులని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయడంలో వారి పాత్ర కీలకమని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. నారాయణ అంకిత భావాలను గల అధ్యాపకుడు అని, ఆయన నూతన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తాడని ఆకాంక్షించారు.నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అధ్యాపకులు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ , ఉప్పలయ్య, నరసయ్య, మల్లయ్య, అనిత, చారి, శివ, రామకృష్ణ, రాజేష్, అలీలు ఉన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జింకల వసంత ప్రభాకర్ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకుశివ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మెహబూబా అలీ మండల కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేశం కోట సుధాకర్ బొడ్డు శంకరయ్య గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ లో చేరిన శేపూరి రవీందర్

- కార్పొరేషన్ చైర్మన్ పదవిపై కేటీఆర్ హామీ
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన రవీందర్, బుద్ధుడు

**చిట్యాల,విశాలభారతి:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం రోజు శేపూరి రవీందర్ తో పాటు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు పలువురు నాయకులు తమ పదవులకు, బిజెపి సభ్యత్వానికి రాజీనామా చేశారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాత్రి రవీందర్ ఇంటికి వచ్చి మాట్లాడి ప్రగతి భవన్ కి తీసుకెళ్లి బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షం లో బిఆర్ఎస్ పార్టీలో చేర్పించడం జరిగింది.
రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి పై హామీ ఇచ్చినట్టు సమాచారం.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీతో రాష్ట్రంలో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం కష్టమని భావించి బిఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు. బిజెపి పార్టీ కోసం నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ కమిటీ ఏర్పాటు చేసి ఎంతో బలోపేతం చేశామని కానీ మన శ్రమని గుర్తించినప్పుడు పార్టీలో ఉండటం వృదా అని అందుకే రాజీనామా చేశామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకి బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి గెలుపుకు కృషి చేయాలని మంత్రి సూచించారని నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.

**పార్టీలో చేరిన వారు**
నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెరకు లింగస్వామి,వార్డు సభ్యులు చేపూరి రాజు, సీనియర్ నాయకులు గోపగాని నరసింహ మేడి రవీందర్ బరిసెట్టి సత్యనారాయణ పబ్బు లింగస్వామి పోకల రాములు ఇమ్మడి విజయ్ తదితరులు ఉన్నారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నలగొండ జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గీత కార్మిక స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, నల్గొండ జిల్లా గ్రంధాల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్ చాడ కిషన్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి సీనియర్ నాయకులు కర్నాటి ఉప్పల్ రెడ్డి ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బైకాని నాగరాజు రూపని దుర్గయ్య మహంకాల మచ్చ గిరి కూరాకుల విజయ్ దగ్గుల సైదులు బోలుగురు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి జగదీష్ రెడ్డి హ్యాట్రిక్ ఖాయం

- సూర్యాపేట జిల్లా క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్
- మంత్రి జగదీష్ రెడ్డి గెలుపు కొరకు పెన్ పహాడ్ లో ఇంటింటికి ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి:** మంత్రి జగదీష్ రెడ్డి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని సూర్యాపేట జిల్లా క్రైస్తవ సంఘం అధ్యక్షులు దుర్గం ప్రభాకర్ తెలిపారు. బుధవారం పెన్ పహాడ్ మండల కేంద్రం నందు ఇంటింటికి బీఅర్ యస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ భారీ మెజారిటీ తో గెలిపించాలని పాస్టర్స్ అసోసియేషన్ విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లి మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట జిల్లాను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడుచున్నారని తెలిపారు. ఎక్కడో దూరంగా ఉన్న కాళేశ్వరం జలాలు పెన్ పహాడ్ మండలం చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డిదే అనీ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి మారు మూల తండాల వరకు రోడ్లు వేశారని, వృద్ధులకు పెన్షన్, వంటరి మహిళా లకు పెన్షన్, ఏయిడ్స్ వ్యాధి గ్రస్థులకు, బోధకాలు వారికీ కూడా పెన్షన్ లు ఇస్తున్నారని ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారనీ తెలిపారు. ప్రత్యేకంగా క్రైస్తవులను ప్రేమించి వారి అభివృద్ధి కొరకు క్రైస్తవ భవన నిర్మానానికి ఎకరం స్థలం తో 3 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి శంకుస్థాపనలు చేశారని తెలిపారు.సమాధుల తోట ఏర్పాటు తో పాటు దేశం లో ఎక్కడ లేని విదంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మతసామరస్యాన్ని కాపాడుచున్నారని కొనియాడారు. క్రిస్మస్ పండుగకు పేద క్రైస్తవులకు ఫీస్ట్ కు 2 లక్షలు, 1000 జతల వస్త్రాలు పంపుతున్నారని, మంత్రి జగదీష్ రెడ్డి తన సొంత ఖర్చులతో అదనంగా 2 వేలు తెప్పించి ఇస్తున్నారని తెలిపారు.అభివృద్ధి కి చిరునామా జగదీష్ రెడ్డి అనీ
ఆయన గెలుపు కొరకు ప్రతి చర్చ్ లలో ప్రార్ధనలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. బొక్క ఏలీయా రాజు,పెన్ పహాడ్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.డా జాన్ ప్రకాష్,సీనియర్ పాస్టర్ కోరే దేవదానం,పాస్టర్ మీసాల ఏసురత్నం (వెంకన్న), పాస్టర్ యం. రూబెన్,పాస్టర్ రాయిలి శేఖర్,పాస్టర్ మామిడి క్రిష్టాపర్ (క్రిష్ట) మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ మార్పులు కోసం పోరాడిన అమరుల ఆశయ బాటలో పయనిద్దాం

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

**మహబూబాబాద్ విశాల భారతి:** శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపనకై విద్యారంగంలో మార్పులపై నిరంతర పోరాటాలుచేస్తూ అసువులు బాసి అమరులైన వారి ఆశయ సాధనలో పైనిద్దామని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల విలేజ్ గుండ్రాతిమడుగు పాఠశాల లో విద్యార్థి అమరవీరుల సంస్కరణ సభ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు) ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపనకై తమ వంతు కృషిగా పోరాటాలను నిర్వహిస్తూ జార్జి రెడ్డి, జంపాల ప్రసాద్ లతో పాటు వారి స్ఫూర్తితో ఎంతోమంది విద్యార్థులు విద్యార్థి ఉద్యమంలో సాగుతూ విద్యారంగంలో మార్పులకై పోరాటాలు నిర్వహిస్తూ అనేకమంది. అమరులయ్యారని వారందరిని స్మరించుకోవడం మనకున్న బాధ్యత అనిఅన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర : ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో విద్యకు మతం రంగు పులిమి ప్రైవేటు, కార్పోరేట్ పరం చేయాలని చూస్తున్నట్లుగా ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పాలకులు పెడ చెవిన పెడుతున్నారని, విద్య ప్రైవేట్, కార్పొరేట్ ద్వారా అనేకమంది పేద విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే నిలిపివేస్తున్నారని, పిండి కొద్ది రొట్టెలా విద్యా వ్యవస్థను పాలకులు మార్చాలని విద్యా మతం రంగు పులుము కోవడం ద్వారా రేపటి భవిష్యత్తు అంతా మతోన్మాదులుగా తయారయ్యే ప్రమాదం ఉందని విమర్శించారు. అందుచేతనే విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ని ప్రతిఘటించాలని, అందుకు అమరుల ఆశయ బాటలో నడవాలని. వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, మహేందర్, రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ దాఖలు చేసిన బిజెపి అభ్యర్థి అన్నపూర్ణమ్మ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం అడ్డగా గంజాయి వ్యాపారం సాగుతుందని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు.బుధవారం బాల్కొండ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, ఎంపీ అరవింద్ తో కలిసి భీమ్‌గల్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ మొదలు భీమ్‌గల్ పట్టణంలో రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, చికోటి ప్రవీణ్ తో కలిసి భారీగా రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ 10 ఏళ్లలో తెలంగాణలో అవినీతి మితిమిరిపోయిందని అన్నారు. 80 వేల కోట్లతో కట్టిన ప్రాజెక్టులు నేడు ప్రశ్నార్థకంగా మిగిలాయని తెలిపారు. అందులో పూర్తిస్థాయిలో నీళ్లు నింపితే ప్రమాదం ఏర్పడుతుందని అని కేంద్రం నివేదికలు ఇచ్చింది.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు లు నీళ్ల పాలు చేశారని అన్నారు. బాల్కొండ లో ఇలాగే అవినీతి జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రశాంత్ రెడ్డి, కవిత జైల్ కి వెళ్తారని చెప్పారు.లిక్కర్ స్కామ్ చేస్తాప్పుడు మహిళ అని గుర్తు రాలె కానీ,విచారణ చేసేటప్పుడు మాత్రం మహిళ అని గుర్తొచ్చిందని అన్నారు. పసుపు బోర్డ్ మాట ఇచ్చింది నేను బీజేపీ మేనిపిస్టోలో లేదన్నారు.అయిన కానీ మోదీని ఒప్పించి పసుపు బోర్డు తెచ్చినని తెలిపారు.బీసీలు అయిన ఆర్గుల్ రాజారాం,డీఎస్,కొండ లక్ష్మణ్ లాంటి నాయకులకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో అన్నపూర్ణమ్మ లాంటి నాయకురాలుని గెలిపించాలని కోరారు.అనంతరం ఏలేటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నియోజకవర్గం లో చేసిన ప్రతీ పనిలో మంత్రి ప్రశాంత్ రెడ్డి 30% కమీషన్ తీసుకున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల అవినీతి,అక్రమాలు చాలా పెరిగిపోయాయన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి, అతని సోదరుడు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో గంజాయిని పెంచి పోషించారన్నారు. కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసిన వారిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని విమర్శించారు.




# మహబూబాబాద్ లో నామినేషన్లు

**మహబూబాబాద్ విశాల భారతి:** 102 మహబూబాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బానోతు శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే నెల్లికుదురు మండలంలోని రావీరాల గ్రామానికి చెందిన బట్టు బిన్నమ్మ సీపీఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. 101డోర్నకల్ నియోజకవర్గంలో బిఅర్ఎస్ అభ్యర్థిగా దరంసోత్ రెడ్యా నాయక్ సత్యవతి రాథోడ్ తో కలిసి ఐక్యంగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన వాంకుడోత్ రవికుమార్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మరిపెడ మండలంలోని ఆనేపురం గ్రామ గ్రామానికి చెందిన భూక్య గోపికృష్ణ స్వతంత్ర అభ్యర్థిగా ఖమ్మం జిల్లా కోకుపల్లి లాల్య తండా కు చెందిన అజ్మీర రత్న స్వతంత్ర అభ్యర్థిగా నరసింహలపేట మండలంలోని గ్యామతండా కు చెందిన భూక్య సంగీత బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.




# మాదిగలను మోసం చేయడానికి వస్తున్న ప్రధాని

- మాదిగ హక్కుల దండోరా
- బిఆర్ఎస్ ప్రభుత్వం పార్లమెంటులో ఎంపీలతో కనీసం ప్రైవేట్ బిల్లు కూడా పెట్టలేకపోయారు
- తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ప్రజలంతా మీ కపటి నాటకాలను గమనిస్తున్నారు

**అశ్వాపురం విశాల భారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో రాష్ట్ర యువసేన అధ్యక్షుడి గొల్లపల్లి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చుంచు ప్రవీణ్ అధ్యక్షతన బుధ వారం సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా మాదిగ హక్కుల దండోరాల జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కేంద్ర ప్రభుత్వం అయిన భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 9 ఏళ్ళు గడుస్తున్న బిల్లు ప్రవేశపెట్టకుండా మళ్లీ మాదిగలను మోసం చేయడానికి తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న మోడీ మోసాన్ని తెలంగాణ రాష్ట్రం మాదిగలు గమనించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు మేము అనుకూలం అని చెప్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయిన బిఆర్ఎస్ ప్రభుత్వం పార్లమెంటులో ఎంపీలతో కనీసం ప్రైవేటు బిల్లు కూడా పెట్టించలేకపోయారు అని వారు అన్నారు. ఇక చాలు మీరు మాదిగల పై చూపిస్తున్న కపట ప్రేమ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ ప్రజలంతా మీ కపట నాటకాలను గమనిస్తున్నారు కాబట్టి ఇప్పటికైన నవంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు పెట్టి దానికి చట్టబద్ధత కల్పించి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఎన్నికలు రాగానే ప్రధాన పార్టీలు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునే కార్యక్రమాలు ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్ది అంతా ఇంత ఉండవు కాబట్టి తెలంగాణ మాదిగ ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పేరాల దుర్గాప్రసాద్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ఇసంపల్లి లింగన్న, పినపాక నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాంబాబు, పినపాక యువసేన అధ్యక్షుడు బొడ్డు శ్రీకాంత్, మాదిగ హక్కుల దండోరా యూత్ సభ్యులు, ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

**నకిరేకల్ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల పట్టణానికి చెందిన 100 కుటుంబాల వడ్డెర సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ నాయకుడు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం ఉమ్మడి బాల్కొండ మాజీ ఎంపీపీ ప్రస్తుత సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సునీల్ కుమార్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు ఆకుల లలిత ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పక గెలుస్తుందని రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ముత్యాల సునీల్ కుమార్ గెలుపు తధ్యమని జక్క రాజెశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ భారీ జన సమీకరణకి పిలుపు

**సూర్యాపేట విశాల భారతి:** సిపిఎం మఠంపల్లి మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మి పదో తారీఖున నామినేషన్ కు మఠంపల్లి మండలం నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని వారు కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థి మల్లు స్వరాజ్యం గారి కోడలు మల్లు లక్ష్మి గారికి భారీ మెజార్టీతో గెలిపించాలని భూమి కోసం ముక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాల వారసత్వ మహిళల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సయాద్ రన్ మియా కంటి కోటయ్య ఆర్ వినోద్ నాయక్ వాలీబాల్ చల్ల లింగయ్య పొడిచెట్టి రాము శంబయ కే వెంకట్ రెడ్డి పెద్ద ఎంకన్న హరియా తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**ఎంఎస్ పి మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు క్యాసారం శంకర్**

**విశాల భారతి, మొయినాబాద్:** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో విశ్వరూప మహాసభ గొడ ప్రతిక విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు క్యాసారం శంకర్ రావు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... ఈ నెల 11న మాదిగ మాదిగ ఉపకులాల రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్య వాదులు విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ, మండల కన్వీనర్ కొండిగారి మహేందర్, కో కన్వీనర్ డి రాజు, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దయన్నను అక్కున చేర్చుకున్న అమ్మ ప్రేమ

**రాయపర్తి విశాల భారతి:** మండల పరిధిలోని జేతురాం తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఒక మహిళసద్ది బువ్వను తీసుకొచ్చి ఆప్యాయంగా తినిపించి అమ్మ ప్రేమను చాటింది , అనంతరం మహిళా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు అందించి మాకు అండగా నిలబడ్డ దేవుడు కేసీఆర్ అని తన మనసులో మాటను వ్యక్తం చేసింది .దయన్న వచ్చిన తర్వాతనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తర్వాతమరింత అభివృద్ధి జరిగిందని ఈసారి కూడా గెలిపిస్తాననిమంత్రికి హామీ హామీ



ఇచ్చింది.ఈ కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి. తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# ప్రచారంలో దూసుకుపోతున్న కారు

**-జనంలోనే బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్**



**నూతనకల్ విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హవా కొనసాగుతున్నది. నియోజకవర్గంలో కారు ప్రచారంలో దూకుడు పించింది. బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ప్రచారంలో దూసుకెళ్తుండగా, గులాబీ దళం ఊరూర, వాడ వాడల కలియదిరుగుతున్నది.జనంతో మమేకమవుతూ ముందుకుసాగుతుండగా, అటు పదేండ్ల ప్రగతిని వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. తాజాగా నూతనకల్ మండలం లోని బక్క హేమలతండ ,సోమ్లా తండా టీక్యా తండ తాళ్లసింగారం ,ఎడవెల్లి ,వెంకె ల్లి, శిల్పకుంట్ల ,ఎర్రపహాడ్ ,గ్రామాలలో ప్రచార నిర్వహించారు . ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడుతూ కొట్లాడి అనేక కేసులు భరించి కేసీఆర్ తో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని ,తెలంగాణ వచ్చిన తర్వాత ఇలాంటి వాడు అసెంబ్లీలో ఉంటే మంచిది అని కెసిఆర్ అవకాశం ఇవ్వడం మీ ఆశీస్సులతో రెండు పర్యాయాలు తుంగతుర్తి శాసనసభ్యులుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు .అదేవిధంగా 9 సంవత్సరంలో తుంగతుర్తిని ఎన్నో రకాలుగా అభివృద్ధి చేసుకున్నమని 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గంలో కక్షలు ,కొడవలతో రక్తం పారిందని ,నేడు కాళేశ్వరం జలాలతో ఎడారి లాంటి ప్రాంతాన్ని పచ్చని పొలాలతో సస్యశ్యామలం చేసుకున్నామని గుర్తు చేశారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కె దక్కిందని అన్నారు. రైతుబంధు ,రైతు బీమా, దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణగా మారుస్తున్నారని అన్నారు. గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని గుర్తు చేశారు .గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతోపాటు మురికి కాలువల వంటి మౌలిక సదుపాయాల కల్పించామని అన్నారు .మూడోసారి గెలిస్తే సౌభాగ్య లక్ష్మి పథకంతో అర్హులైన మహిళలకు 3000 గౌరవ భ్రుతిని అందిస్తామని ,గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందిస్తామని మిగతా డబ్బులను తామే కట్టుకుంటామని తెలియజేశారు. గాదరి కిషోర్ని గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న దళితులందరికీ 10 లక్షల రూపాయల దళిత బంధు అందిస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ అన్నట్లుగా గుర్తు చేశారు. పింఛను 5000 రూపాయల వరకు దశలవారుగా పెంచుతామని, రైతుబంధు దశలవారీగా 16 వేల రూపాయలు అందే విధంగా పెంచుతామని తెలియజేశారు.ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ కనికటి వెంకన్న, ఎంపీపీ బురెడ్డి కళావతి సంజీవ రెడ్డి. వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ , మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల తిరుమల, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయకుమార్ . అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు. గ్రంథాలయ చైర్మన్ మట్టపల్లి గంగయ్య యాదవ్,బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు బద్దం ప్రశాంత్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిజెపి ప్రభంజన

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతిమయమైనవి
- మద్యం, మేడిగడ్డ లో అక్రమాలు అవినీతి చేసినవారికి శిక్ష తప్పదు
- కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్.

**ఆర్మూర్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభంజనం కొనసాగుతున్నందున ఎన్నికల తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి నివాస గృహంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి మోడీ నినాదం మారుమోగుతుందన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అనవసరంగా ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్ ఆహార కొరతతో అల్లాడుతూ అంతర్గతంగా పెద్ద ఎత్తున ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. దేశంలో కరోనా సమయంలో ప్రధాని మోడీ చొరవ తీసుకొని 80 కోట్ల మందికి మూడు విడుతలుగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారని, మరో ఐదేళ్లు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తామన్నారు. ప్రధాని మోడీ చొరవతో చంద్రయాన్ విజయవంతమైందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా దేశీయంగానే ఉత్పత్తులు తయారీ కావడం వలన యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఢిల్లీలో రాజ్ పత్ పేరును కర్తవ్య పత్ గా మార్చినట్లు తెలిపారు. ప్రధాని మోడీ మైనార్టీ మహిళలకు సంబంధించిన తలాక్, 370 నీ రద్దు చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిమయమైన పార్టీలన్నారు. కాంగ్రెస్ అవినీతి, అక్రమాలు దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆర్మూర్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి విజయం ధత్యం మన్నారు. రాకేష్ రెడ్డి పెద్ద మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మద్యం కేసులో మాజీ ఎంపీ కవిత తప్పు చేస్తే శిక్ష అనుభవించడం ఖాయమన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయంలో నాణ్యత లోపం, అవినీతి అక్రమాలు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదన్నారు. బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో కేంద్ర అధిష్టానం కొత్త అధ్యక్షుని నియమించినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి, బిజెపి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అల్జాపూర్ శ్రీనివాస్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సేవ చేసేందుకు వచ్చా... ఆశీర్వదించండి

**ఓజో ఫౌండేషన్ చైర్మన్ ,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు**



**గరిడేపల్లి,విశాలభారతి:** సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని , నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి అని ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, అబ్బిరెడ్డి గూడెం, సర్వారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ ద్వారా గుడులు, బడులకు నిధులు ఇచ్చి వాటిని అభివృద్ధి చేశానని, పురాతన కాలానికి చెందిన దేవాలయాలను సైతం పునర్నిర్మించేందుకు నిధులు కేటాయించానని అన్నారు. అంతేకాకుండా నిరుపేద నిరుద్యోగ యువతకు సైతం తమ ఫౌండేషన్ ద్వారా కానిస్టేబుల్, గ్రూప్ 2, డిఎస్సి లాంటి ఉద్యోగాలకు శిక్షణ ఇప్పించానని, అందులో కొంతమంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సంపాదించారని అన్నారు. రాజకీయాల్లోకి రాకముందే నిరుపేదలను ఆదుకున్నానని , ఇప్పుడు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింత సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరిన పంతం యాకయ్య

**నూతనకల్ ,విశాలభారతి:** మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ పోరాటంలో జైలు నిర్బంధాలు కుట్ర కేసులు అనుభవించినపంతం యాకయ్య బుదవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాకయ్యకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. యాకయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందుతున్నాయని అన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు.



# దళిత బంధు ప్రతి కుటుంబానికి అందజేస్తాం

- దళితుల అభ్యున్నతికి కృషి
- ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జీవన్ రెడ్డి దంపతులు



**ఆర్మూర్ ,విశాలభారతి:** దళితుల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో తోడ్పాటు అందించారని టిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డి తెలిపారు బుధవారం నందిపేట్ మండలంలోని రైతు ఫారం వద్ద నూతనంగా నిర్మించిన ఎస్సీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నందిపేట్ డొంకేశ్వర్ మండలాల దళితుల ఆత్మీయ సమ్మేళనం లో జీవన్ రెడ్డి దంపతులుపాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 సంవత్సరాలలో దళితులు అభివృద్ధి చెందడానికి దాదాపు 16 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా దళిత బందును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని తెలిపారు, ప్రతి దళిత వాడలో పల్లెనిద్ర చేశాను కావున దళితుల సమస్యలను తెలుసుకున్నానని అన్నారు ఆర్మూర్లో రెవెన్యూ డివిజన్ 100 పడకల ఆసుపత్రి బైపాస్ రోడ్లు సిద్దుల గుట్ట నిర్మాణం ఉమ్మడి బ్రిడ్జి ఎన్నో అభివృద్ధి పథకాల ద్వారా అభివృద్ధి చేశానని తెలిపారు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న దళిత మహిళలు జీవన్ రెడ్డి ప్రసంగించే సమయంలో ఉత్సాహాన్ని కనబరిచారు రానున్న ఎన్నికలలో జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తామని రెండు చేతులు పైకెత్తి తెలిపారు జీవన్ రెడ్డిని ఆయన సతీమణి రజిత రెడ్డిని దళిత కుటుంబాల ప్రతినిధులు గజమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నందిపేట్ డొంకేశ్వర్ మండలాల దళితులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కు బయలుదేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు.

**సైదాపూర్,విశాలభారతి:** వెన్నంపల్లి సింగల్ విండో డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు నాయకత్వంలో హుస్నాబాద్ ఏమ్మెల్యే అభ్యర్థి వోడితల సతీష్ కుమార్ నామినేషన్ కు సైదాపూర్ మండల తెరాస పార్టీ ఆధ్వర్యంలో వెళ్ళారు.ఈ సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి సతీష్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఎనమల రమేష్ ఆరె క్షత్రియ గ్రామ శాఖ అధ్యక్షులు దోకిడి తిరుపతి మొగిలి తిరుపతి చిప్రిశెట్టి మహేష్ బెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పొన్నం నామినేషన్ ఘట్టం

- హుస్నాబాద్ లో పొన్నం జన ప్రభంజనం
- మాజీ శాసనసభ్యులు ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకటరెడ్డిలతో కలిసి నామినేషన్ వేసిన పొన్నం ప్రభాకర్.




**సైదాపూర్,విశాలభారతి:** హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నామినేషన్ ఘట్టం అట్టహాసంగా జరిగింది. మొదటగా పొన్నం దంపతులు పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుస్నాబాద్ లోని అనభేరి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అసమర్థత ఎమ్మెల్యే ఉన్నారని, పదేళ్ల టిఆర్ఎస్ అరాచకపు పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని అనుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలపై పోరాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ విషయంలో మాటిమాటికి కాంగ్రెస్ పార్టీ అడ్డం పడిందని ఆరోపణలు చేసే బిఆర్ఎస్, నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం గా ఉంది. హుస్నాబాద్ నియోజకవర్గం గత పాలకులైన దేశిని చిన మల్లయ్య, చాడ వెంకటరెడ్డి, ప్రవీణ్ రెడ్డి ల హయాం లోనే నని ఈ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు.

# భీమ్ భరత్ కు సీపీఐ సంపూర్ణ మద్దతు

**విశాల భారతి చేవెళ్ల:** చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్వర్యంలో భీమ్ భరత్ ను మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలియజేసిన సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ కే రామస్వామి, కో కన్వీనర్ ఏం ప్రభులింగం, గోపాల్ రెడ్డి, నాయకులు సిపిఐ పార్టీ బలపరుస్తున్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. సిపిఐ,కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు ఏర్పడినందున నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భరత్ కి మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... తాను ఈ చెవెళ్ళ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తానని అందుకు సిపిఐ నాయకుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే అభ్యర్థిగా బీమ్ భరత్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు రైతులు కర్షకులు కార్మికులు మహిళలు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చేవెళ్ల మండల్ పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండలపార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎం డి మాక్బుల్,బి కే యం యు, మండల కార్యదర్శి మల్లేష్,నాగారకుంట ఉపసర్పంచ్ రఘు, మండల ఏఐటియుసి కార్యదర్శి నారాయణ, మధు ,నారాయణ, రుక్కయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీకి ఓటు వేస్తే వృద్ధులైన భార్యభర్తకు ఫించన్లు

- అందెల శ్రీరాములు.
- తుక్కుగూడలో ఏన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో సబితా ఇంద్రారెడ్డి చెప్పాలి
- బొక్క నర్సింహారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

Bతుక్కుగూడ మున్సిపాలిటీలోని దేవేందర్ నగర్ కాలనీ, రంగనాయకుల కాలనీలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందెల శ్రీరాములుకు అడుగు అడుగునా నీరాజనం పట్టిన మహిళలు. గజమాల వేసి స్వాగతం చెప్పిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను అందెల శ్రీరాములు దృష్టికి తీసుకువచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదు అని వాపోయారు, బీజేపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాటి పరిష్కారికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. రిజిష్ట్రేషన్లు కానీ ఇళ్లు 300 ఉన్నాయి వాటి అన్నింటికి రిజిస్ట్రేషన్లు చేయించే బాధ్యత బీజేపీ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కాలనీలో 10వ తరగతి వరకు పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. పేదలందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాల్ బీజేవైఎం అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్లు యాదగిరి, వేణు గౌడ్, నరేష్ యాదవ్ బీజేపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**కండువాలు కప్పి స్వాగతించిన ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి**

**ఆర్మూర్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నవి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ఉత్సాహం కనబరుస్తున్నారు. బుధవారం మాక్లుర్ మండలం లోని గంగరమంద , మదనపల్లి తండా, ఆర్మూర్, ఉమ్మెడ గ్రామాల కాంగ్రెస్ నాయకులు యువకులు అంజయ్య రవీందర్ ఆధ్వర్యంలో సుమారుగా 40 మంది బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వినయ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గం మొత్తం పెద్ద మొత్తం లో నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని అన్నారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి స్వాగతించారు పార్టీ కొరకు కష్టపడిన వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. చేరిన వారు గంగొని లింగేశ్వేర్, గంగోని సాయి కుమార్, గంగొనీ అభినవ్,సూర్య కిరణ్, మాయవర్ శివ కుమార్,ఏళ్ళుల్ల మజ్ను, గంగోని వసంత్,సరికెల గంగారాం, ఏళ్ళుల్ల ఎర్రన్న,ఏళ్లుళ్ళ కిషన్,ఏళ్లుళ్ల పోశెట్టి, మయావర్ అంజయ్య, గంగొనే లక్ష్మణ్,అభి, ఒడ్డేటి భూమయ్య,గంగోనే నవీన్,దవుత్ అభిలాష్ గౌడ్,శ్రీకాంత్,గోనె ప్రవీణ్,మయవర్ రాజ శేఖర్, న్యాకే బుమన్న లు జాయిన్ అయ్యారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily


# న్యూజిలాండ్‌లో 'కన్నప్ప'



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. న్యూజిలాండ్‌లోని అందమైన లొకేషన్లలో ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఈ మూవీ షూటింగ్ 80 శాతం న్యూజిలాండ్‌లోనే జరగనుంది. అక్కడి ప్రకృతి, వాతావరణం, అందమైన ప్రదేశాలను అద్భుతంగా చూపించబోతున్నారు. ఇలాంటి భారీ చిత్రానికి న్యూజిలాండ్ వాతావరణం సరిగ్గా సెట్ అవుతుంది. లార్డ్ ఆఫ్ ది రింగ్స్ వంటి చిత్రాలను ఇక్కడే షూట్ చేశారు. ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని ఇచ్చేందుకు కన్నప్ప టీం ప్రయత్నిస్తోంది. దేవుడు సృష్టిలో న్యూజిలాండ్ అనేది అందమైన పెయింటింగ్ లాంటిది.. కన్నప్ప సినిమాకు న్యూజిలాండ్ అనేది పర్ఫెక్ట్ లొకేషన్. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, కన్నప్పలోని ఎమోషన్‌ను న్యూజిలాండ్‌లోని లొకేషన్లు ఇంకా ఎలివేట్ చేస్తాయి అని మంచు విష్ణు తెలిపారు. ఈ మూవీని శ్రీకాళహస్తి గుడిలో ప్రారంభించారు. అక్కడే కన్నప్ప తన రెండు కళ్లను ఆ శివుడికి అర్పించేందుకు సిద్దపడతారు. న్యూజిలాండ్‌లోని ప్రకృతి దృశ్యాలను, అత్యాధునిక సినిమాటిక్ టెక్నాలజీని ఉపయోగించుకుని ఈ కన్నప్ప సినిమాతో ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపే దృశ్యకావ్యంగా రూపొందించాలని మంచు విష్ణు భావిస్తున్నారు. 'న్యూజిలాండ్‌లో ప్రారంభించిన ఈ మూవీని అత్యుత్తమ రీతిలో చిత్రీకరించేందుకు ఎంతో అంకితభావంతో పని చేస్తున్నాం. అగ్రశ్రేణి ప్రతిభావంతులు, నటీనటులు, అత్యాధునిక సాంకేతికతతో, రాబోతున్న తరాల వారికి గుర్తుండిపోయేలా ఓ కళాఖండంగా ఈ కన్నప్పను తెరకెక్కిస్తున్నామని' మంచ విష్ణు అన్నారు.



# 'NBK109' షూటింగ్ ప్రారంభం

నటసింహం నందమూరి బాలకృష్ణ తన అద్భుతమైన 46 ఏళ్ళ సినీ ప్రయాణంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌లు మరియు భారీ బ్లాక్‌బస్టర్ విజయాలకు పర్యాయపదంగా మారారు. తనదైన విలక్షణ శైలితో ఎన్నో గుర్తుండిపోయే అత్యంత శక్తివంతమైన పాత్రలకు ప్రాణం పోశారు. నందమూరి బాలకృష్ణ తెరపై గర్జించినప్పుడల్లా, చిరకాలం నిలిచిపోయే బాక్సాఫీస్ రికార్డులు ఆయన సొంతమయ్యాయి. ఇప్పుడు బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ యాక్షన్ చిత్రంతో రాబోతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో తెలుగు సినీ పరిశ్రమలో వరుస సినిమాలు నిర్మిస్తూ, దూసుకుపోతున్న విజయవంతమైన నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ యాక్షన్ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించాలని నిర్ణయించుకుంది. బాబీ కొల్లి తన అద్భుతమైన విజువల్స్ మరియు ప్రధాన నటుల గొప్ప ప్రదర్శనకు ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణతో రక్త పాతానికి హామీ ఇస్తున్నారు. 'NBK109' చిత్రీకరణ ఈరోజు(నవంబర్ 8) నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ మేకర్స్ ఒక పోస్టర్ ను వదిలారు. ఆ పోస్టర్ ఎంతో సృజనాత్మకంగా ఉంది. పదునైన గొడ్డలి, ఆంజనేయ స్వామి తాయెత్తును పోస్టర్ లో చూడవచ్చు. ఇక గొడ్డలిపై ఉంచిన కళ్ళద్దాలలో అసురులపై నరసింహ స్వామి ఉగ్రరూపం చూపుతున్న ప్రతిబింబాన్ని గమనించవచ్చు. ఇప్పటికే బాలకృష్ణ, బాబీ కాంబినేషన్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా విడుదలైన సృజనాత్మక పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ప్రస్తుతం ఈ చిత్రానికి #NBK109 అనే టైటిల్ పెట్టారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# 'జపాన్' నుంచి టచ్చింగ్ టచ్చింగ్ వీడియో సాంగ్

హీరో కార్తి తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. జివి ప్రకాష్ కుమార్ జపాన్ కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి టచ్చింగ్ టచ్చింగ్ పూర్తి వీడియో సాంగ్ ని విడుదల చేశారు మేకర్స్. జీవీ ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన ఈ పెప్పీ అండ్ క్యాచి మ్యాసీ నెంబర్ ని ఇంద్రావతి చౌహాన్ కలిసి స్వయంగా కార్తి ఆలపించారు. కార్తి వాయిస్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే భాస్కరభట్ల అందించిన లిరిక్స్ మాస్ అప్పీలింగ్ గా వున్నాయి. ఈ పాటలో కార్తి, అను ఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్ అండ్ కలర్ ఫుల్ గా వుంది. కార్తి, అను ఇమ్మాన్యుయేల్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. గ్రాండ్ సెట్స్, విజువల్స్ చాలా ఎట్రాక్టివ్ గా వున్నాయి. ముఖ్యంగా కార్తి జపాన్ గెటప్, మ్యానరిజం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది.



# 'కాలింగ్ సహస్ర'తో థియేటర్స్‌లో సందడి

బుల్లి తెర ప్రేక్షకులను అలరించి తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా ఆడియెన్స్‌ని మెప్పిస్తున్నారు. 'గాలోడు' చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించిన సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. టీవీ షోస్‌లో నవ్వించిన సుధీర్ , గాలోడు చిత్రంలో మాస్ హీరోగా ఆకట్టుకున్నారు. అయితే ఈసారి మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. మంగళవారం ఈ సినిమా నుంచి 'కనుల నీరు రాలదే.' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా... నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడుతూ "సినిమాను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశాం. మాకు బిజినెస్‌లో సపోర్ట్ నిలుస్తున్నందుకు బెక్కెం వేణుగోపాల్‌గారికి, రామచంద్రగారికి థాంక్స్. సుధీర్‌గారి అభిమానుల కారణంగా మూవీ నుంచి రెండో పాటను కూడా గ్రాండ్‌గా రిలీజ్ చేశాం. తప్పకుండా పాట, సినిమా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాం.

# 12 యాక్షన్ సీక్వెన్సులతో 'టైగర్ 3'



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ హీరో హీరోయిన్లుగా ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న భారీ చిత్రం 'టైగర్ 3'. మనీష్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అత్యధిక యాక్షన్ సీక్వెన్సులున్న చిత్రంగా సరికొత్త రికార్డ్‌ను క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మనీష్ శర్మ మాట్లాడుతూ '''టైగర్ 3'లో ఇండియన్ సిల్వర్ స్క్రీన్ బిగ్గెస్ట్ యాక్షన్ పెయిర్ టైగర్ పాత్రలో సల్మాన్ ఖాన్, జోయా పాత్రలో కత్రినా కైఫ్ నటించారు. ఇది వారిద్దరి కథ. వారిద్దరూ కలిసినప్పుడు సంఘర్షణ ఉంటూనే వస్తుంది. వారి మధ్య బంధం పెరిగే కొద్దీ ఈ సంఘర్షణ పెరిగిందే కానీ తగ్గలేదు. టైగర్ 3లో ఈ సంఘర్షణ ఇంకా బలంగా కనిపించనుంది. అందుకు తగినట్లు యాక్షన్ సన్నివేశాలు మెప్పించనున్నాయి. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ధీటుగా టైగర్ 3లో సన్నివేశాలు మెప్పించనున్నాయి. సినిమాలో సల్మాన్, కత్రినా పాత్రలు ఎదుర్కొనే సమస్యల్లో ఉండే తీవ్రత వల్ల సినిమా చాలా వేగవంతంగా సాగుతుంది. ఈ మూవీలో 12 అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవి ప్రేక్షకులు సీట్ ఎడ్జ్‌లో కూర్చొనిపెట్టి చూసేలా చేస్తాయి. ఇక అద్భుతమైన క్లైమాక్స్ ఉంటుంది. టైగర్, జోయా ఫ్యాన్స్‌కైతే ఇదొక ట్రీట్‌లా ఉంటుంది. ఐమ్యాక్స్‌లో ఈ యాక్షన్ సీన్స్ అబ్బురపరుస్తాయి'' అన్నారు.

# రష్మీక కు అండగా తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్...



మార్ఫింగ్ ఇప్పుడు దేశ వ్యాప్తం గా సెలబ్రిటీస్ ఎదుర్కుంటున్న సమస్య. ఇటీవల రష్మిక మార్ఫింగ్ వీడియో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ విషయం పై తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఖండించడం తో పాటు ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ, జనరల్ సెక్రటరీ Y j రాంబాబు గార్లు తెలంగాణ డిజిపి అంజనీ కుమార్ కి పిర్యాదు చేసారు. బాధ్యతగా వ్యవహరించిన అసోసియేషన్ ని అభినందించిన అంజనీ కుమార్ గారు వెంటనే ఈ కేస్ ను సైబర్ క్రైం కి అప్పగించారు.. ఇలాంటి చర్యలు జరిగిన వెంటనే తమ దృష్టి కి తీసుకు రావాలని సూచించారు.

# జిగర్ తండ డబుల్ ఎక్స్‌లో సరికొత్త లారెన్స్‌ను చూస్తారు



రాఘవ లారెన్స్, ఎస్.జె.సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన హై యాక్షన్ డ్రామా 'జిగర్ తండ డబుల్ ఎక్స్' దీపావళి సందర్భంగా ఈ మూవీ నవంబర్ 10న రిలీజ్ అవుతుంది. వెర్సటైల్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని కార్తీకేయన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని మేకర్స్ తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవ లారెన్స్, ఎస్.జె.సూర్య మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు... రాఘవ లారెన్స్ మాట్లాడుతూ .. కార్తీక్ సుబ్బరాజ్‌గారిపై నమ్మకంతో ఈ సినిమాను చేయటానికి రెడీ అయ్యాం. కాబట్టి ఎలాంటి టెన్షన్ లేదు. జిగర్ తండ సినిమానే నేను చేయాల్సింది. కానీ మిస్ అయ్యింది. దాంతో రెండో పార్ట్‌లో నటిద్దామని నేనే కార్తీక్ సుబ్బరాజ్‌గారిని అప్రోచ్ అయ్యాను. అప్పటికింకా కథ రెడీ కాలేదని ఆయన అన్నారు. కథ రెడీ కాగానే నాకు ఫోన్ చేశారు. డాన్స్, ఫైట్స్, యాక్షన్స్ చేయాలంటే కష్టపడాలి. కానీ మా డైరెక్టర్‌గారు అలాంటివేం చేయొద్దని చెప్పారు. అంత కంటే కావాల్సిదేముంటుంది. ఆయన చెప్పినట్లే యాక్ట్ చేశాం. ఓ పీరియాడిక్ మూవీ ఇది. మంచి బ్యాక్‌డ్రాప్‌లో మూవీ ఉంటుంది. సినిమాలో మంచి యాక్షన్ పార్ట్‌తో పాటు సెకండాఫ్‌లో మంచి ఎమోషనల్ కంటెంట్‌తో కొత్తగా ఉంటుంది. ఇప్పటి వరకు మీరు చూసిన రాఘవ లారెన్స్‌ను కాకుండా కొత్త లారెన్స్‌ను చూస్తారు. ఎస్.జె.సూర్య మాట్లాడుతూ.... జిగర్ తండ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్‌గారు చేసేటప్పుడు తెలుగులో అంతగా టచ్ లేదు. దాంతో ఆయన దాన్ని తమిళంలోనే రిలీజ్ చేసుకున్నారు. తెలుగులో గద్దలకొండ గణేష్ పేరుతో రీమేక్ చేస్తే ఇక్కడ సూపర్ హిట్ అయ్యింది. ఇక జిగర్ తండ డబుల్ ఎక్స్ విషయానికి వస్తే రాఘవ లారెన్స్‌గారు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే కావటంతో పాటు నేను కూడా బాగా తెలియటంతో కార్తీక్‌గారు బాగా ఖర్చు పెట్టి సినిమా చేశారు. లారెన్స్ మాస్టర్‌కి మాస్‌లో మంచి ఇమేజ్ ఉంది. ఆయన్ని జిగర్ తండ డబుల్ ఎక్స్ చిత్రంలో కార్తీక్‌గారు కొత్తగా చూపించారు. మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు మంచి మెసేజ్ కూడా ఉంది. నా డైరెక్షన్‌లోనే నేను యాక్ట్ చేయాలనుకునే ప్లాన్‌లో ఉన్నాను. త్వరలోనే వివరాలను తెలియజేస్తాను.



# బ్లాక్ ఔట్ ఫిట్ లో నిధి దుమారం

అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చాయి. గ్లామర్ వరల్డ్ లో ఎలా ఫోకస్ అవ్వాలో! టెక్నిక్ పట్టుకుని ముందుకెళ్తుంది. చిట్టిపొట్టి దుస్తుల్లో...బికినీ అందాల్లో..స్కిన్ షోతో యువతని ఎలా ఆకర్షించాలో! పనిగట్టుకుని షో చేస్తుంది. తాజాగా బ్యూటీ మరో హాట్ పిక్ తో అంతర్జాలంలోకి ఎక్కేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైనర్ బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. టాప్ టూ బాటమ్ అమ్మడు సింగిల్ పిట్ లో కనిపిస్తుంది. మోచేతుల నుంచి చేతి వేళ్లవరకూ అదే రంగు సాక్సులు ధరించింది. అలాగే మోకాలి వరకూ బ్లాక్ కలర్ మ్యాచింగ్ షూస్ నే ఎంపిక చేసుకుంది. మొత్తంగా సొగసరి ముస్తాబైన విధానం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక నిధి అభిమానుల కామెంట్లకు హద్దు లేదు. లుక్స్ గార్జియ స్..బ్యూటిఫుల్.. మైండ్ బ్లోవింగ్ అంటూ కామెంట్లు గుప్పిస్తున్నారు. నిధి అగర్వాల్ కెరీర్ సంగతి చూస్తే `హరి హర వీరమల్లు` లాంటి క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడి టాలీవుడ్ ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది. సక్సస్ తో పాన్ ఇండియాలో ఐడెంటిటీ దక్కుతుందని ఆశపడుతుంది. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ అందుకుని సిసలైన లీగ్ లో అడుగు పెట్టాలని చూస్తోంది. కానీ తానెంత తొందరపడుతున్నా ఆ ప్రాజెక్ట్ అంతకంతకు ఆలస్యమ వుతుంది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది అన్నచందంగా కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ సవ్యంగా డేట్లు కేటాయించకపోవడంతో ఆ సినిమా షూటింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవలే కొన్ని రకాల పూజలు సైతం చేసింది. మరి ఆ పూజల ఫలితం ఏదైనా దక్కుతుందా? అన్నది చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.